నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో అదే గ్రామానికి చెందిన సిరిపోతు మల్లయ్య అనే వ్యక్తిపై సంబంధిత అధికారులు విచారణచేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని 12వ వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతువేదిక నిర్మాణం చేపట్టక ముందు ఈ భూమి ప్రభుత్వ పాఠశాల ఆధీనంలో వుండేదని, తదుపరి అక్కడ రైతు వేదిక నిర్మించడం మూలంగా ఇదే అదునుగా భావించిన సదరు వ్యక్తి ఆక్రమించుకుని ఇట్టి స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తున్నారన్నారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు వ్యక్తిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

ప్రజా పాలనలో భాగంగా స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ బుధవారం పూర్తి చేశారని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 66 డివిజన్లో డిసెంబర్28 నుండి జనవరి 6వ తేదీ వరకు స్వీకరించిన 2,82,820 దరకాస్తుల నమో దు ప్రక్రియను ఈనెల 6 తేదీ నుండి నిర్విరామంగా రాత్రింబవళ్లు సుమారు 600 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆన్లైన్లో నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీతో ప్రజా పాలన దర ఖాస్తుల స్వీకరణ గడువు ముగిసినందున దరఖాస్తులు స్వీకరించబడవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

కంప్యూటర్లో ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను బల్దియా కార్యాలయంలోని నలుగురు సూపరింటెండెంట్‌లను ఒక్కొక్క సూపరింటెండెంట్‌కు 16 డివిజన్లకు సంబంధించిన దరఖాస్తులు సేకరించి భద్రపరిచాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

వైద్య, ఆరోగ్యశాఖలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం



నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వర్తించే ఫార్మసిస్టుల పాత్ర కీలకమని వరంగల్, హనుమకొండ జిల్లాల డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.సాంబశివరావు, డాక్టర్ కె.వెంకటరమణలు అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందకట్ల శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావే శంలో టీజీపిఏ-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసిస్టులు పేషెంట్, డాక్టర్‌కు వారధిలాంటి వారని, ఫార్మసిస్టులను ప్రభుత్వం వెంటనే ఫార్మసీ ఆఫీసర్లుగా గుర్తించాలని, ఫార్మసిస్టులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీపిఏ రాష్ట్రఅధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, హాజరై మాట్లాడుతు నూతన ప్రభుత్వం కాంట్రాక్ట్ ఫార్మసిస్టులందరినీ త్వరలోనే రెగ్యులర్ చేస్తుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వి.పద్మజాదేవి, ఉప్పు భాస్కర్‌రావు, డి.ప్రకాష్ రావు, టీ.సత్యం, ఎ.వెంకటరమణ, అవినాష్, సుధాకర్ రెడ్డి, సతీష్, శైలజ, గోవర్ధన్, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సుభాష్‌లాంబాకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుబేదారి

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ సుభాష్ లాంబాని టీ ఎన్‌జీఓస్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీ ఎన్ జీ ఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నేతృత్వంలో టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయం నాంపల్లిలో ఆల్‌ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ సుభాష్ లాంబా ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన హనుమకొండ జిల్లాటీఎన్జీవోస్ యూనియన్ అధ్య క్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి సోమయ్య కేంద్ర నాయకులు శ్యాం సుందర్, రాමునాయక్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


భద్రకాళిని అమ్మవారిని దర్శించుకున్న మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ బుధవారం సందర్శించారు. ఆలయనికి విచ్చేసిన శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, దేవాలయఅర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం శివరాజ్ సింగ్ చౌహాన్‌కి అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, విజయచందర్ రెడ్డి, రావుల కిషన్, రంజిత్ తదితరులు వున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ


మండలంలోని వెంకటాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాటోత్ హేమ్లనాయక్ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పీసీసీ సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకుడు జాటోత్ నరేందర్, కుటుంబ సభ్యులను రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, నాయకులు పెండ్యాల హరిప్రసాద్, మైపాల్‌రెడ్డి, వంగల బాబు, బండారి అనిల్‌కుమార్, జాటోత్ హర్యా, మధు, వాసుదేవ్, సత్యం, వెంకన్న, వీరన్న, నవీన్, అఖిత్, సూరయ్యలు ఉన్నారు.

20 వరకు గురుకులాల్లో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నెక్కొండ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింత రవీందర్ తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దళితబంధు పథకాన్ని నిలిపివేయవద్దు



నవతెలంగాణ-నెక్కొండ

దళితబంధు పథకంలో రుణాలు మంజూరై ప్రొసీడింగ్స్ ఉన్న లబ్ధిదారుల దళితబంధు పథకాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల జీవితాల్లో మట్టికొట్టడమేనని దళితసంఘాల రాష్ట్ర నాయకులు ఈదునూరి యాకయ్య, ఈదునూరి రమేష్ అన్నారు. బుధవారం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు దళిత సంఘాల ఆధ్వర్యంలో మంజూరైన లబ్ధిదారులు వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో మైదం రాజు,తాటికాయల యాకయ్య, కొర్లపాటి ప్రభాకర్, మాతంగి రాజు,ఈదునూరి వెంకన్న, జనార్ధన్, శ్రీనివాస్, విజేందర్, సతీష్, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు : కలెక్టర్ ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

మిర్చి కొనుగోలులో గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా మార్కెటింగ్ అధికారితో ఏనుమాముల మార్కెట్ యార్డులో మిర్చి క్రయ విక్రయాలు, ధరలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే మూడునెలల వరకు ఏనుమాముల మార్కెట్ యార్డుకు మిర్చి అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అధికారుల అప్రమత్తంగా ఉంటూ నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలని అన్నారు. మిర్చీలనాణ్యత, తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు మిర్చి లో తేమశాతం తక్కువ ఉండేలా మిర్చిని ఆరబెట్టి మార్కెట్లో విక్రయించి అధిక ధర పొందవచ్చని తెలిపారు. గత వారం మార్కెట్లో జరిగిన మిర్చి క్రయవిక్రయాలు ధరల వ్యత్యాసంపై ఈ సందర్భం గా కలెక్టర్ సమీక్షించి 80శాతం మిర్చిధరల రూ. 20 వేలకు పైగానే నమోదవుతున్నట్టు గమనించారు. రాష్ట్రం లోని వివిధ మార్కెట్లలో మిర్చి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దానికనుగుణంగా ఏనుమాముల మార్కెట్లో క్రయవిక్రయాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ మిర్చి వ్యాపారస్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిసంవత్సరం ఇండో నేషియా బంగ్లాదేశ్, చైనా దేశాలకు మిర్చి ఎగుమ తి జరుగుతుందని, ప్రస్తుతం ఆదేశాల నుంచి ఎ లాంటి ఆర్డర్స్ లేవని తెలిపారని అన్నారు. రైతులు తమకు గిట్టుబాటు ధరరాలేదని భావించినచో వ్యవసాయ మార్కెట్లో గల కోల్డ్ స్టోరేజ్లో నిలువ చేసి రై తుబంధు పథకం కింద ఆరు నెలల వరకు ఎలాంటి వడ్డీ లేని రూ.2 లక్షల వరకు రుణాన్ని కూడా పొందే అవకాశం సద్వినియోగం చేసుకోవా లని రైతులకు సూచించారు. తరచు మార్కెట్‌ను సందర్శిస్తూ మిర్చి క్రయవిక్రయాలు పర్యవేక్షించి నివేదించాల్సిందిగా ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమీక్షలో జిల్లా మార్కెటింగ్ అధికారి పి.ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో బాల బాలికల నమోదును పెంచాలి

ఎన్‌సీసీలో బాలికల నమోదును పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లాలో అమలవుతున్న ఎన్‌సీసీ కార్యక్రమాలపై జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఆర్మీ బెటాలియన్ అధికారులు, ఎన్‌సీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతిలతో కలసి తీసుకోవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణ, పట్టుదల, క్రమశిక్షణ కల్పించాలని కలెక్టర్ అన్నారు. క్యాడేట్స్‌కి సర్టిఫికెట్లు పొందడం వలన వారికి భవిష్య త్తులో మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటా యని కలెక్టర్ అన్నారు. క్యాంపులనిర్వహణకు సరైన ప్రదేశం కేటాయింపు, అసోసియేటెడ్ ఎన్‌సీసీ అధికారులు ఖాళీలు, ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా సానుకూలంగా స్పం దించి, ఈ విభాగాన్ని జిల్లాలో బలోపేతం చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్ర మంలో వరంగల్ గ్రూప్ ట్రైనింగ్ ఆఫీసర్ కల్నల్ పాల్ స్టైల్, కల్నల్ డీఎస్ రావత్, గ్రూప్ కెప్టెన్ సాజన్ కుందు, కళ్యల్ రెడ్డి, కవిత, శ్రీధర్, ఎస్ఎం సువాస్ కదం, పుల్లి భాయ్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సందీప్ కుమారు, మను చెందర్‌రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై జాయింట్ ఆపరేషన్

- కదిలిన టౌనింగ్ ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసు అధికారులు
- మాంగళ్య షాపింగ్ మాల్స్ ముందు అక్రమ నిర్మాణాల తొలగింపు
- కృతజ్ఞతలు తెలిపిన నగర వాసులు
- నగరంలో ట్రాఫిక్ ఫికర్‌పై 'నవతెలంగాణ'కు స్పందన





నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ నగరంలో ట్రాఫిక్ ఫికర్‌పై అధికారులు స్పందించారు. మున్సిపల్ టౌనింగ్ ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన అక్రమ నిర్మాణాలపై నజర్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన భవనాల కూల్చివేతకు రంగం సిద్ధం చేశారు. ఈ నెల 7వ తేదీన 'నవ తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన హనుమకొండనగరంలో ట్రాఫిక్ ఫికర్... ఓం నమః శివాయ మాయాజాలం... వన్ షాపింగ్, మాంగళ్య మాల్స్ ముందు ట్రాఫిక్ రూల్స్ భేఖాతర్.. పోలీసు, మున్సిపల్‌శాఖల మధ్య కొరవడిన సమన్వయం... వాహనదారులకు తప్పని తిప్పలు... ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించని వైనం... కథనంపై అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిటీ లాఅండ్‌ఆర్డర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌తో నక్కల గుట్టలోని పలు షాపింగ్ మాల్స్ ముందు అక్రమ నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను, హోర్డింగ్స్‌ని నేలమట్టం చేశారు. ఎన్నో ఏళ్లగా మున్సిపల్ శాఖ అధికారుల నిబంధనలను బేఖాతరు చేస్తూ ట్రాఫిక్ రూల్స్ తుంగలో తొక్కి ఆయాషాపుల యజమానులు ప్రధాన రహదారి పక్కనే సెట్‌బ్యాక్ లేకుండా నగరంలోని అనేక షాపింగ్ మాల్స్ యాజమాన్యాలు అక్రమ నిర్మాణాలు చేపట్టాయి. ఏదైనా పండుగ వచ్చిందంటే వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ సమస్యతో అనేక ఇబ్బందులు ఏర్పడేవి.

ప్రధానంగా హనుమకొండ నక్కలగుట్టలోని మాంగళ్య షాపింగ్ మాల్, నయీంనగర్‌లోని వన్ షాపింగ్ మాల్ ముందు ఏకంగా వారి ప్రైవేట్ సెక్యూరిటీతో ప్రధాన రహదారులను కూడా ఆక్రమించుకుని పెద్దపెద్ద తోరణాలు కట్టించారు. వాటిపై గత ఆదివారం నవ తెలంగాణ ప్రత్యేకంగా కథనం ప్రచురించింది.

'నవతెలంగాణ' ఎఫెక్ట్...

గత పదేళ్లుగా అప్పటి ప్రభుత్వ పెద్దలఅండదండలతో ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి నగరంలో ప్రధానంగా మాంగళ్య షాప్ యాజమాన్యం తమ అనేకబ్రాంచ్‌ల ముందు అక్రమ నిర్మాణాలు చేపట్టింది. వీటి యాజమా న్యానికి ప్రభుత్వ పెద్దల అండదండ ఉండడంతో వారి ఒత్తిళ్లకు తలొగ్గి అటు మున్సిపల్ అధికారులు, ఇటు ట్రాఫిక్ పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించారనే అపవాదును మూటగట్టుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం అక్షర పోరాటం చేస్తున్న దినపత్రికగా పేరున్న 'నవతెలంగాణ' దినపత్రిక ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రచురితమైన కథనంపై మున్సిపల్, ట్రాఫిక్, లాఅండ్‌ఆర్డర్ ఉన్నతాధికారులు వేగంగా స్పందించారు. పోలీసుల సమన్వయంతో సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ప్రణాళికలు రూపొందించారు. బుధవారం నుండే వన్ షాపింగ్, మాంగళ్యషాపింగ్ మాల్స్‌తో సహా నగరంలోని పలు షాపింగ్ మాల్స్ ముందు ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు తొలగించడం ప్రారంభించారు.

ఈ అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఏసీపీ ఖలీలోద్దీన్, టీసీపీ సుమన , శ్రీకాంత్, సంధ్యతో పాటు సుబేదారి సీఐ ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు

కాజీపేట : కాజీపేట కాజీపేట కాజీ జంక్షన్ నుండి కేయూ వరకు ఫుట్ పాత్ పై ఉన్న దుకాణాలను బుధవారం బల్దియా సిబ్బంది బలవంతంగా తొలగించారు. దుకాణాదారులు ఎంతగా విన్నవించుకున్నా అధికారులు స్పందించలేదు. గ్రేటర్ నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాలమేరకు దుకాణాలను తొలగిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. స్మార్ట్‌సిటీలో భాగంగా నగరంలోని కూడళ్లను సుందరీకరించనున్న నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై ఉన్న డబ్బాలను అధికారులు దగ్గర ఉండి తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అకస్మాత్తుగా దాడులు చేసి బలవంతంగా దుకాణాలను ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు, పలువురు దుకాణాల యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్, డిఆర్‌ఎఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎంపీపీ



నవతెలంగాణ-గీసుగొండ


అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ భీమగాని సౌజన్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ భీమగాని సౌజన్య అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సమక్షంలో వివిధ శాఖల సమీక్షా సమావేశం నిర్వహించి ప్రజాసమస్యలపై అధికారులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళికలపై సంబంధిత అధికారులు నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ సమీక్షలో సంబంధిత ఏఈ సంపత్‌రెడ్డిపై పలువురు ప్రజాప్రతినిధులు విరుచుకుపడ్డారు. ప్రతి గ్రామంలో గృహలక్ష్మీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన విద్యుత్ ఏఈ మండల సర్వసభ్య సమా వేశానికి హాజరైన ప్రజా ప్రతినిధుల ఇండ్లలోనే విద్యుత్ మీటర్లు లేవని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు ముందుగా విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఆదర్శంగా ఉండేందుకు సహకరించాలన్నారు. బీపీఎల్ కింద ఉన్న ప్రతిఒక్కరు గృహలక్ష్మీ పథకానికి అర్హులేనని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ముందుగా తమతమ ఇండ్లలో విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలుకూడా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకునే విధంగా సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా కొమ్మాల ఎంపీటీసీ కలుగజేసుకొని మాట్లాడుతూ విద్యుత్ అధికారులు తండాలలో తిరుగుతూ విద్యుత్ మీటర్ల సబ్సిడీ విషయంలో దండోరా వేయించి ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి కేటగిరీలా వారిగా మీటర్లు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత విద్యుత్‌శాఖ అధికారులపైనే ఉందని చెప్పారు. గృహలక్ష్మీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తానని విద్యుత్ ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు. ప్రతి మహిళకు మహాలక్ష్మీ పథకం అందేలా ప్రతి గ్రామగ్రామాన బస్‌లు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఎంపీపీ భీమగాని సౌజన్య ఆదేశించారు.

అనంతరం ఎంపీవో సమీక్షా సమావేశంలో తన శాఖకు సంబంధించిన నివేధికను వివరిస్తుండగా ఎంపీపీ కలుగచేసుకొని మండలంలో అనధికార వెంచర్లు చాలాఉన్నాయని నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని పంచాయతీకి ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. మరియాపురం గ్రామంలో నాలా కన్వర్షన్ లేని వ్యవసాయ భూమిలో ఇండ్ల నిర్మాణం జరగక ముందే మిషన్ భగీరథ కనెక్షన్ ఎలా ఇస్తారని సంబంధిత అధికారిని ఆమె నిలదీసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆ అధికారి ఈ అంశం తన దృష్టిలో లేదని దీనికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి బాధ్యులపై తగుచర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడప గడపకు అందేలా అధికారులను సమన్వయం చేస్తూ లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరేశం, డీటీ ఉమారాణి, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



నవతెలంగాణ-దామెర

దేశంలో మారుమూల ప్రజల్లోనూ మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. బుధవారం దామెర మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ శాఖల పని తీరుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి సందర్శించారు. అనంతరం ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని మారుమూల ప్రజల్లోనూ మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమమని అన్నారు. 4 కోట్ల మందికి ఇండ్లు ఇంటింటికి మరుగుదొడ్లు. 10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు ఉచిత కరోనా వ్యాక్సిన్లు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యంతో అనునిత్యం పేదలసంక్షేమం కోసం ప్రధానమంత్రికృషి చేస్తున్నారన్నారు. రైతులను ఆదుకునేందుకు మోడీ ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు తీసుకున్నారని రైతులు చిరు వ్యాపారులు రుణాలు అందక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నుండి నేడు వారికి బ్యాంకులే వారి వద్దకు వెళ్లి రుణాలు ఇచ్చేలా చేసిన ఘనత మన నరేంద్ర మోడీ దే అన్నారు .

ఈ కార్య క్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, మురళీధర్ గౌడ్, మొలుగూరి బిక్షపతి, జితేందర్ రెడ్డి, దామెర సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వీరన్న కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన నీరటి వీరన్న గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి మిత్రులైన 1992 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.15 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జూలపల్లి రత్నాకర్ రావు, గుర్రం యాదగిరి, వేమూరి సోమేశ్వర్, నీరటి సదానందం, నరుకుడు రవీందర్,బుద్ధ కుమారస్వామి తదితర మిత్రులు ఉన్నారు.

'నవ తెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ

నవతెలంగాణ-కమలాపూర్



'నవతెలంగాణ' దినపత్రికలో వచ్చే ప్రతి అక్షరం ప్రజల కోసం అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కమలాపూర్ సిఐ సంజీవ్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో 'నవతెలంగాణ' 2024 క్యాలెండర్‌ను సిఐ సంజీవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో దినపత్రికలు అధికారులకు ప్రజలకు వారధిగా ఉండి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా 'నవతెలంగాణ' పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజంలో మీడియా పాత్రకీలకమని సమాజ అభివృద్ధి చేసే విధంగా పత్రికలు పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ డేవిడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సతీష్, సభ్యులు రవి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కాజీపేట ఎలక్ట్రిక్ లోకో షెడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన క్యాలెండర్‌ను ఎలక్ట్రికల్ లోకోషెడ్ సీనియర్ డిఈఈ ప్రశాంత కృష్ణ సాయి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాలెండర్‌ను ముద్రించిన ఎస్‌సీ ఆర్ఎంయు ఈఎల్ఎస్ బ్రాంచి కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ నాయిని సదానందం, బ్రాంచ్ చైర్మన్ ఎండి ఇబ్రహీం, ట్రెజరర్ ఎండి రహమత్ అలీ, వైస్ చైర్మన్లు రవీందర్ రెడ్డి, అరుణ్ కుమార్, శ్రీనివాసులు,వీర ప్రకాష్‌బాబు, అసిస్టెంట్ సెక్రటరీలు కుమారస్వామి, రాజు, చంద్రశేఖర్, యూత్ ప్రెసిడెంట్ శివప్రసాద్, యూత్ సెక్రటరీ శ్రీను, నరేష్, రాజీవ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్‌కు కేయూ వలంటీర్లు

నవతెలంగాణ-నయీంనగర్



ఈనెల 12 నుండి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరుగు 27వ నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు నలుగురు కేయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య ఈ సంనారాయణ తెలిపారు, వీరిలో విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుంచి సిహెచ్.అక్షయశ్రీ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ నుంచి ఎ.ఇక్షితా, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) నుంచి ఎల్.అనిల్ కుమార్, విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల నుంచి పి.సందీప్ ఉండగా వీరిని వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అభినందించారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

- **కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మంద సంపత్**

నవతెలంగాణ-హన్మకొండ



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద సంపత్, ఓరుగంటి సాంబయ్యలు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కులవ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖలో పనిచేసిన పీహెచ్ వర్కర్ రాజేందర్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పదవివిరమణ పొందిన రాజేందర్ దంపతులను కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు రాజేందర్ 37ఏళ్ల పదవీ కాలంలో చేసిన సేవలను కొనియాడారు. మున్సిపల్ శాఖలోని మిగతా కార్మికులందరూ కూడా రాజేందర్ స్ఫూర్తిని తీసుకొని ప్రజలకు సేవలు అందించే విషయంలో ఎలాంటి తారతమ్యం భేదం లేకుండా విధులు నిర్వర్తించి సరైన గౌరవాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, రాజేష్, రమేష్, రంజిత్, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : దొమ్మాటి

నవతెలంగాణ-నడికూడ

యువకులు క్రీడారంగంలో రాణిస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య అన్నారు. మండలంలోని వరికోల్‌లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉత్త ప్రతిభతో జాతీయస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దొమ్మటి సాంబయ్యను టోర్నమెంట్ నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రామ శ్రీనివాస్ మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ నివాసి ప్రముఖ పారిశ్రామికవేత్త ,తెలంగాణ పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామ శ్రీనివాస్ గారు గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. నిరుపేద బడుగు బలహీనవర్గాలకు ప్రత్యేకించి పద్మశాలి సామాజిక వర్గానికి సొంత డబ్బులతో వారు అందించిన సేవలు మరువ లేనివన్నారు.

టీఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలి

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా నిర్వ హించడానికి టీఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి ఉద్యోగార్థుల్లో నమ్మకాన్ని కలిగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు మెయిల్ ద్వారా డ్రాఫ్ట్‌ని పంపిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీఎస్‌పిఎస్‌సి పరీక్షల నిర్వహణలో ఉద్యోగాల భర్తీలో వైఫల్యంతో ఆత్మస్థైర్యం కోల్పోయిన నిరుద్యోగులకు నమ్మకం కలిగించడానికి టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయటానికి నిపుణుల కమిటీని నియమించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్ శివారులోని పోచారం గ్రామ పరిధిలో మాలగాని మల్లన్న ఆలయంలో మొక్కులు చెల్లించుకోవడా నికి బుధవారం భక్తజనం పోటెత్తారు. డిసెంబర్ నెలలో సుబ్రహ్మణ్యషష్ఠి నుండి మాలగాని మల్లన్న ఉత్సవాలు ప్రారంభం కాగా, ఉగాది వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. ప్రతి బుధవారం, శుక్రవారం, ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చిపట్నాలు, బోనాలు తయారుచేసి మొక్కులు చెల్లించుకుంటారని ఒగ్గు పూజారి కోరే సంతోష్ తెలిపారు.

డప్పు,చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి



నవతెలంగాణ-హనుమకొండ

ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వేదికగా పోరుగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్‌సెంటర్‌లో హలో మాదిగ ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రాజేష్ ఖన్నా మాట్లాడుతూ డప్పు, చెప్పు వత్తిదారులకు నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, .తెలంగాణలోని పారిశుధ్యకార్మికులను పర్మనెంట్ చేయాలని, మంత్రి వర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలని, దళిత బంధు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, బొచ్చు మొగిలి, జన్ను సంజీవ్, పోగుల అనుమకొండ, తీగల సదన్, రాకేష్, గంగారపు, యశ్వంత్, కొడవటి తిరుపతి, వడ్డమని నాగరాజు, కోయాడ యాదగిరి, రాజు, గిన్నారపు అనిల్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ భక్తులకు ఇబ్బందులు కలగనీయవద్దు

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**



నవతెలంగాణ-సుబేదారి

అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్ లో అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి మోడల్‌గా జాతర ఉండాలన్నారు. భక్తులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు దర్శనంకోసం వస్తారని అందుకనుగుణంగా అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతర సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ, భక్తులకు తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కనుక అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, మహిళా పోలీసు సిబ్బంది ఎక్కువ గా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల సౌకర్యాన్ని పెంచాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, చెత్తాచెదారం త్వరితగతిన ట్రాక్టర్ల ద్వారా తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు,ప్లాస్టిక్ సంబంధించిన ఇతరత్రాలను దుకాణదారులు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతరకు విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల 18వ తేదీ నాటికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత సమయానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరకు మహిళలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది కనుక అందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను త్వరలో తగుతున్న పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, డీసీపీ రవీందర్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్‌కుమార్, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మల్లన్న భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించాలి

- **కమిషనర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**
- **ఐనవోలులో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**





నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు బ్రహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కుడా వైస్ చైర్మన్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా లు ఆదేశించారు. మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర, ఉత్సవాలు ఈ నెల 13 నుండి ప్రారంభమవుతున్న నేపధ్యంలో ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తుల కు దర్శనం కోసం క్యూ లైన్ల ఏర్పాటు, టిక్కెట్ కౌంటర్లు, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్, చెరువు, కుంటల వద్ద కల్పించాల్సిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్, వైద్య సదుపాయాల కల్పన, మీడియా సెంటర్, సీసీ కెమెరాల ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్, కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేశ్వర్‌రావు, ఆయాశాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు సిద్ధం చేయాలని అన్నారు. ప్రశాంతవాతావరణంలో భక్తులు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తులకు 24 గంటల పాటు వైద్య సదుపాయాలు అందే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. సమీప ప్రైవేట్ ఆస్పత్రుల సహకారం తీసుకోవాలని వైద్యాధికారులకుసూచించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లను కూడా సిద్ధంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు వినిపించేలా అనౌన్స్‌మెంట్ ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనుకూలమైన ఏర్పాట్లుపూర్తిచేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది ఉండే విధంగా చూడాలన్నారు. సమీపచెరువులు, కుంటల వద్ద ప్రమాదాలు జరగకుండా, మీడియా సెంటర్‌కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డి ప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్‌కుమార్, డీఈ సంజయ్ కుమార్, కుడా పిఓ అజిత్ రెడ్డి, తహశీల్దార్ విక్రమ్‌కుమార్, ఎస్సై అనిల్‌కుమార్, ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీఓ రఘుపతిరెడ్డి, నాగేశ్వరరావు, సర్పంచ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని హోటళ్లపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న హోటల్స్, బిర్యానీ సెంటర్లు ఫాస్ట్‌ఫుడ్ బేకరీ స్వీట్ హౌస్ లపై, చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోని అధికారులను విధులనుంచి తొలగించాలని కోరుతూ డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ జోనల్ ఆఫీసర్ అమృతశ్రీకి వినతి పత్రం అందజేశారు. ప్రజలుతినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండానగరంలో హోటల్, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. సీట్ హౌస్‌ల వద్ద స్వీట్ తయారు చేసేవారు చేతులకు గ్లౌజులు పెట్టుకోవడం లేదని, రెండు చేతులతో లడ్డూలను తయారు చేస్తున్నారని, తయారుచేసిన స్వీట్‌పై ఈగలు వాలడం దుమ్ము పడటం, వాటిలో బ్యాక్టీరియా చేరడం జరుగుతుంది, బాగా మరిగించిన ఆయిల్ లోనే సమోసాలు, పకోడీ, మిర్చీలు, కాల్చడం, మరిగించిన నూనెను మళ్లీ తెల్లారి వాడటం జరుతుంది. ఇష్టానుసారంగా రేట్లు పెంచి అమ్ముతున్నారు. రోడ్లమీద జిలేబిలు తయారు అదే పద్ధతిలో జరుగుతుంది. నాలాల మీద స్వీట్ హౌ స్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధంతో ఈగలు,దోమలు వాటి మీద చేరుతున్నాయని, బేకరీల్లో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్లిపోయిన వాటిని అమ్ముతున్నారన్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారు, చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారు.

నగరంలోని ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న హోటల్స్ ,బిర్యాని ఫాస్ట్ ఫుడ్ స్వీట్ హౌస్ బేకరీ తనిఖీలు నిర్వహించి,చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి : సీఐ

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పేపర్ కైట్స్ ర్యాలీని స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు గాలిపటాల సంబురాలలో చైనా మాంజా దారం వాడకుండా నూలు దారాలనే వాడుతూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్లాస్టిక్ గాలిపటాలు చైనా మాంజా దారాలతో గాలిపటాలను ఎగురవేసి సంతోషకరంగా జరుపుకునే పండుగను విషాదకరంగా మార్చుకోవద్దని తెలిపారు. పర్యావరణ హితమైన కాగితపు గాలిపటాలను ఎగురవేయడం ద్వారా పక్షులకు ఇతర ప్రాణులకు రక్షణ కల్పించినట్లు అవుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎవరికి వారు పరిష్కరించే నైపుణ్యాలు సర్వైకల్ స్కిల్స్ అభివద్ది చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు పులి పిల్లలుగా ఎదిగి సమాజంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్య సాహసాలతో ఏ రకంగా ఎదుర్కోవాలి బోధించినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గూడూరు లక్ష్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- **ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు**



నవతెలంగాణ-హసన్‌పర్తి

రహదారుల వెంట రోజురోజు పెరుగుతున్న ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని అందుకు వాహనదారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ బోజరాజు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు జంక్షన్‌తో పాటు పలు చోట్లు జరుగుతున్న ప్రమాదాల నివారణలో భాగంగా రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా మారిన వృక్షాల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబందనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. హన్మకొండ ట్రాఫిక్ పోలీసు శాఖ పరిధిలో ఏవైనా ప్రమాదకరమైన రహదారులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు రహదారుల మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అశోక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

నవతెలంగాణ-పరకాల



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టబద్రుల సన్నాహక సమావేశంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్ నమోదు చేసుకునేలా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీఎన్నికల్లో సైతం పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని బూత్‌స్థాయి నుండి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పరకాల చైతన్యవంతమైన గడ్డ అని బూత్ స్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిబద్ధతతో పట్టుబద్రల ఓటర్ నమోదు లో కీలకపాత్ర ఉండేలా క్రియాశీలకంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొమ్మటి సాంబయ్య, కటుకూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ పంజగిరి జయ హరి, దేవేందర్ గౌడ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణకై ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హనుమకొండ లోని ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు వద్ద ,ఎల్ఐసి లోని అన్ని తరగతుల ఉద్యోగులు జాయింట్ ఫ్రంట్ గాఏర్పడి తమ న్యాయ సమ్మతమైన డిమాండ్ లను సాధించుకోవడానికి బుధవారం దేశవ్యాప్తంగా మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1.30 గంటల వరకు జరిపిన ఒకగంట వాక్ అవుట్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె కార్యక్రమంనకు ఐసిఈయు వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కామ్రేడ్ బి శ్రీహరి అధ్యక్షత వహించారు. మొదట క్లాస్ వన్ అధికారుల సంఘం అధ్యక్షుడు రమణ మాట్లాడుతూఎల్ఐసి ఎంతో ప్రగతి సాధిస్తూ ప్రపంచంలో మేటి సంస్థగా వెలుగొందుతుందన్నారు. ప్రగతిలో పాలుపంచుకున్న ఉద్యోగులు మెరుగైన వేతన సవరణకు అర్హులని పేర్కొన్నారు. కానీ ఎల్ఐసి యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడము దారుణమన్నారు. సత్వరమే చర్చలకు ఎలవాలని డిమాండ్ చేశారు. ఐసీఈయూ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ చట్టబద్ధంగా ఎల్ఐసి ఉద్యోగులకు రావలసిన వేతన సవరణను కేంద్రం, యాజమాన్యం తాత్సారం చేయడం శోచనీయమన్నారు. ఉద్యోగుల వేతన సవరణ చార్టర్ ఆఫ్ డిమాండ్స్ సమర్పించి 18 నెలలు కావస్తున్నా, యాజమాన్యం కనీసం చర్చలకు పిలువక పోవడం మూలంగానే ఎల్ఐసి ఉద్యోగులు సమ్మె బాట పట్టారన్నారు. ఈ సమ్మె కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామ్రేడ్ ఉపేందర్ రావు, కామ్రేడ్ మంజుల, కామ్రేడ్ కే నాగభూషణం, కామ్రేడ్ ఏ చంద్రశేఖర్, కోశాధికారి రేష్మ, కళ్యాణి, స్వరూప, సంధ్య, లీల కుమారి, కవిత రవిరాజ్, రజని, వైజయంతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వేతనాలు విడుదల చేయాలి

- **టీఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు**

నవతెలంగాణ-హనుమకొండ



సమగ్ర శిక్ష, కేజీబీవీ , ఉపాధ్యాయులకు గడచిన రెండు మాసాలు నవంబర్, డిసెంబర్‌లకు సంబంధించిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. బుధవారం గురుకుల పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు లేక ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈఎంఐలు కట్టలేక, ఫీజులు చెల్లిం చలేక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు వెంటనే రెండు నెలల వేతనాలు విడుదల చేయాలని ఈ సందర్భంగా అన్నారు. నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లిస్తామని నూతన ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ నేటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు.

కేంద్ర వాటా నిధులు విడుదలైనప్పటికీ రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడంతో వేతనాలు ఆలస్యం అవుతున్నాయని వెంటనే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని సంక్రాంతి పండుగ లోగా వేతనాలు విడుదల చేయాలని ఈ సందర్భంగా అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న మూడు విడతల కరువుభాత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ,పెండింగ్ బిల్లులు , పిఆర్సి ఏరియర్స్ మొదలైన అన్ని రకాల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, తిరునహరి శ్రీనివాస్,మండల బాధ్యులు నాగరాజు ,పల్లె శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్
సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి,డిగ్రీ కళాశాల మంజూరు, అలాగే పలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఇందిర పేర్కొన్నారు.

సాయిబాబా గుడి నిర్మాణానికి దాతల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం




మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ కాలనీలో నిర్మిస్తున్న సాయిబాబా మందిరం నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ లక్కపెల్లి రామ చంద్రయ్య చందా 10,000, నెల్లుట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ చిట్ల నర్సిరెడ్డి 10116, ఇటుకల కొండయ్య 10116 రూపాయలు విరాళాలు కమిటీ సభ్యులు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తిరుమల్లయ్య, సాయి, చందు, భీమయ్య, వీరయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ ఆర్‌యూపీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్
మండలంలోని కూనూర్ గ్రామంలో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కాలమానిని నోడల్ ఆఫీసర్ యండి పర్వాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ములుకనూరి శంకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి పండితులు హైస్కూల్లలో వెట్టి చాకిరి చేస్తున్నారు. పండితులకు ప్రమోషన్లు లేక సర్వీస్ మొత్తం పూర్తి అయ్యే సరికి ఒక్క ప్రమోషన్ తీసుకోకుండా అదే కేడర్లో పదవి విరమణ పొందుతున్నారు. గత ప్రభుత్వం అనేక జీవోలు తీసుకొచ్చినా పండితులకు న్యాయం జరగలేదు. పండితులకు న్యాయం జరిగే విధంగా పండిత వ్యవస్థను రద్దు చేసి పండితులందరికీ పదోన్నతి కల్పించి పండిత లోకానికి సంతోషం కలిగించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. నోడల్ ఆఫీసర్ ఎండి పర్వేజ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పండితులకు ప్రమోషన్లు రాకపోవడం చాలా బాధాకరం వీరి యొక్క పదోన్నతి కల అతి త్వరలో నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, కే.రమేష్‌బాబు, ఎస్.చంద్రమోహన్, జి.రవి, సిహెచ్.గిరిజా కుమారి, యం.ప్రభాకర్, కె.స్వరూపరాణి ఎస్.రాజేందర్, బి.అనిల్ కుమార్, వి.వేణుగోపాల్, పి.విజయ శ్రీ, యండి సిరాజ్, పి.కరుణ శ్రీ, ఉమామహేశ్వరి, వి.శ్రీనివాస్, శ్రీనాథ్, సునిత తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దరఖాస్తులను పకడ్బందీగా కంప్యూటరీకరణ చేయాలి

- అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట
మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ కార్యక్రమాన్ని బుధవారం అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ తనిఖీ చేశారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు తగిన సూచనలు చేశారు. ఆయన వెంట జెడ్పీ సీఈవో అనిల్ కుమార్ ఉన్నారు.



ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్
స్టేషన్‌ఘనపూర్ ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. మండల పరిధిలో మొత్తం 15మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.ఎంపీపీ కందుల రేఖపై అవిశ్వాసం కోరుతూ గత నెల 16న 9మంది ఎంపీటీసీలు ఆర్డీవో వాసం రామ్మూర్తికి తీర్మాన పత్రం అందించారు. దీంతో ఆర్డీవో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీపై అవిశ్వాసంపై ఓటింగ్ జరగాల్సి ఉండగా సభ్యులెవరూ హాజరుకాలేదు. దీంతో అవిశ్వాసం వీగినట్లు ఆర్డీవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీధర్ స్వామి అధికారులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్
తెలంగాణ రాష్ట్ర యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన యువజన ఉత్సవాల్లో స్థానిక జీఎంఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి మొదటి సంవత్సర విద్యార్థి, చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన గొడుగు మనోహర్ కథా రచన విభాగంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతగా నిలిచి, ఈనెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి కథా రచన పోటీలలో పాల్గొననున్నట్లు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, గ్రామస్తులు మనోహర్‌ను అభినందించారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి
మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన రాగం భరత్ చందర్ ఇటీవలే హైదరాబాద్ పటాన్‌చెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆది నారాయణలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమ శ్రీను, పార్టీ గ్రామాధ్యక్షులు ముస్కు శ్రీను, పార్టీ నాయకులు సోమ శ్రీకాంత్, పూజారి ఎల్లగౌడ్,ఆకుల సైదులు, ముస్కు కోమురెల్లి, గూడూరు సోమయ్య, నాసం రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో కృతజ్ఞతా సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి నేటి వరకు కార్యకర్తలు ఎంతో ఓపికతో పని చేశారని వారందరినీ గౌరవించుకుంటూ అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం లేకున్నా కూడా నియోజకవర్గ అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తూ ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను సమకూరుస్తానని తెలిపారు. అలాగే ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీల నువ్వు సైతం తన సొంత నిధులతో సమకూరుస్తానన్నారు. ఎంతో మంది బెదిరింపులకు పాల్పడుతున్న అప్పటికి ఎవరికి కూడా భయపడే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గ ప్రజల కొరకు పార్టీలకు అతీతంగా తాను నెలకొల్పిన నీలిమ హాస్పిటల్ ఉచిత వైద్యం అందిస్తున్నానన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో కానీ గెలిపించుకోవాలని కోరారు. 10 ఏళ్లలో కార్యకర్తలకు లభించని గౌరవం ఈ సభలో దక్కడంతో కార్యకర్తలు భావోద్వేగానికి గురయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి ఈ సభ నిర్వహించినా కూడా కార్యకర్తలను గౌరవించకుండా సభలో మాట్లాడనీయకుండా చేశారని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్యకర్తలు గట్టిగా పని చేసినప్పుడే పార్టీ గెలవగలుగుతుందని పలువురు అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇరి రమణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు బొడియం చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, ఫిరోజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చల్ల శ్రీనివాస్ రెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, గ్రామాల సర్పంచులు కోనేటి స్వామి, మూసిని సునీత రాజు, కీసర లక్ష్మీ బాగులు, వేముల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు వ్యతిరేకం కాదు... కల్వర్టు నిర్మించండి..!

- కృష్ణాజీ గూడెం-చక్రి తండా బీటీ రోడ్డు
- రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు
- పంటలు మునిగే ప్రమాదముందని ఆవేదన
- అధికారులు స్పందించాలని వేడుకోలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్
గతంలో మామూలు వర్షాలకు తమ పంట పొలాల్లో వారం రోజుల పాటు వరద నీటితో మునిగిపోయేవని, ప్రస్తుతం కృష్ణాజీ గూడెం నుంచి చక్రి తండాకు బీటీ నిర్మాణంలో భాగంగా తమ పొలాల్లో వరద నీరు వస్తే పూర్తిగా కుంట మాదిరి అయ్యే పరిస్థితి ఉంటుందని రైతులు బక్క చేరాలు, సాదం నాగరాజు, ఊరడి యాదగిరి, సాదం రాజ్ కుమార్, లింగయ్య, శ్రీను, పోషయ్య, సాంబరాజు, వెంకటేష్, రాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిల్పూర్ మండలం క్రిష్టాజి గూడెం నుంచి చక్రి తండాకు బీటీ నిర్మాణం కోసం అధికారులు పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మట్టిని ఇచ్చి, వీలైన మట్టుకు మాభూములు కాస్తో కూస్తో కోల్పోయినా గానీ సహకరిస్తున్నామని, రోడ్డు వేయండి కానీ... పూర్తిగా తమ పంటలు నష్టపోయే విధంగా రోడ్డును వేయొద్దని, కల్వర్టు నిర్మించండి... తమ సమస్య పరిష్కారం అవుతుందని అధికారులను వేడుకుంటున్నారు. గతంలో పంచాయితీ శాఖ అధికారులకు మొర పెట్టుకున్నా... ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో రోడ్డు పనుల్ని అడ్డుకోవాల్సి వస్తుందన్నారు. సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని, కల్వర్టు నిర్మించి, తమకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.



ఈ కాస్త భూమే తమకున్న ఆధారం :
రైతు, బక్క చేరాలు, క్రిష్ణాజి గూడెం



తమకున్న ఈ కాస్త వ్యవసాయ భూమిపై ఆధారపడి బతుకుతున్నాం. గతంలో కింద కుంట ఉండేదని, సదరు వ్యక్తి పొలంగా మార్చుకున్నారు. రోడ్డు 6 ఫీట్ల ఎత్తులో వేస్తే పై పొలాల్లోంచి సుమారు కిలోమీటర్ మేర వరద నీరు తమ పొలాలకు వచ్చి కుంటలా మారే ప్రమాదముంది. అధికారులు స్పందించి కల్వర్టు నిర్మించాలి.

రోడ్డు వేయొద్దనడం లేదు, నష్టం కల్గకుండా ఉండాలి :
రైతు, సాదం శ్రీనివాస్



రోడ్డు వేయడం మంచిదే వద్దనడం లేదు. ఒక కల్వర్టు నిర్మించి రోడ్డు వేస్తే పై నుంచి వచ్చే వరద నీరు కిందికి సజావుగా సాగడానికి వీలుంటుంది. కాగా తమ పొలాలకు నష్టం వాటిల్లదు. అధికారులు చొరవ తీసుకోవాలి.

కల్వర్టు నిర్మించాకే రోడ్డు వేయాలి :
రైతు, ఊరడి యాదగిరి



క్రిష్టాజీ గూడెం గ్రామం నుంచి తమ పొలాల మీదుగా చక్రి తండాకు బీటీ రోడ్డు వేయడం తమకిష్టమే కానీ తమ పొలాల్లో పై నుంచి వచ్చే వరదనీటికి, మా పంటలు ముప్పు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి ఒక కల్వర్టు నిర్మించాలని వేడుకుంటున్నాం.

కల్లుగీత కార్మికులందరికీ బైకులు ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం
కల్లు గీత కార్మకులందరికీ బైకులు ఇవ్వాలని కేజీకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బసవగాని మహేందర్, బాల్నే వెంకట మల్లయ్య తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో 5 వేలకోట్ల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని, గీతా కార్మికులకు తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం, కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయడం, వృత్తిలో ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని, ప్రతీ గ్రామానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, బుసిగంపల సమ్మయ్య, టిసిఎస్ అధ్యక్షులు బోయిని చిన్నస్వామి, బుసిగంపల కంఠం, దూసరి సత్యనారాయణ, దొమ్మాట రాజు, పగిడిపల్లి రమేష్, తీగల రాజు, బెజ్జం ఆంజనేయులు, ఎడ్ల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్, ఎడ్ల మల్లేష్, బోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




కేజీకేఎస్ కాలెండర్ ఆవిష్కరణ
స్టేషన్‌ఘనపూర్ : కల్లుగీతా కార్మిక సంఘం 2024 కాలెండర్‌ను బుధవారం సీఐ సట్ల రాజు, మండలాధ్యక్షుడు మాచర్ల రఘు రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, మండల కార్యదర్శి రాజు, గడ్డం రాజు, బత్తిని రమేష్, మాచర్ల బిక్షపతి, కత్తి శ్రీనివాస్, వంగ వేణు, రంజిత్, ఎల్లయ్య, గట్టు ఉప్పలయ్య, పులి శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



గొర్ల మందపై కుక్కల దాడి

- 30 గొర్రెల మృత్యువాత

నవతెలంగాణ-పాలకుర్తి
గొర్ల మందపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో30 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు ఆంగోతు రవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామపంచాయతీ శివారు బాబునగర్ తండాకు చెందిన మేము గత కొద్ది రోజులుగా కుటుంబ పోషణలో భాగంగా గొర్రెలను కాపాడుకుంటూ పాలకుర్తిలో నివాస ఉంటున్నామని తెలిపారు. ఇంటికి అతి సమీపంలో గొర్రెల మంద ఉందని, ఎనిమిది కుక్కలు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేసి 30 గొర్రెలను చంపేశాయని తెలిపారు. గొర్రెలను కాపాడేందుకు వెళ్లగా కుక్కలు తనపై దాడికి యత్నించాలని బోరున విలపించారు. గొర్రెల మందపై దాడి చేసిన కుక్కలను నివారించేందుకు చర్యలుచేపట్టి, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జిగా క్రిష్ణ

నవతెలంగాణ-పాలకుర్తి
బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా చిలుముల కృష్ణను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్రీష్ణ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బహుజనులను ఏక తాటిపైకి తీసుకొచ్చి బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండల, గ్రామాలలో నూతనంగా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గం ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌తో పాటు జిల్లా నాయకులకు నా నియామకానికి సహకరించిన, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీని పాలకుర్తి నియోజకవర్గంలో బలోపేతంచేయడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తానని, తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా సద్వినియోగం చేసుకొని పార్టీ పెట్టుకున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బహుజన రాజ్యాధికారం సాధించేవరకు శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ నీర్మాల రత్నం, పడమటింటి భాస్కర్, చెరిపెల్లి కుమార్, ఈదునూరి ప్రసాద్, శ్రీశైలం, ఇరుగు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి
మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రస్తుత 64 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, గైడ్స్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతిలో 10/10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ విద్యకు కూడా తమ తమ వంతు సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మడపల్లి రజనీ కుమార్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల చంద్రయ్య, పూర్వ విద్యార్థులు బొబ్బిలి మహేందర్ రెడ్డి,హనుమాన్ల యాకూబ్ రెడ్డి, ఎండి అమీర్, శ్యామల వెంకన్న, వద్దిరాజు శ్రీనివాస్, కొలిపాక నారాయణ, పెద్దూరి రమేష్, పోతుల ప్రేమ్ చందర్, కుంచాల రజిని, కొడకండ్ల సుజాత, ఈగల రజిత, ప్రధానోపాధ్యాయురాలు జే.రూపారని, పిఈటి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు ఏ.యాకయ్య, బి. దేవేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రమైన తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించబడుతున్న 108 అంబులెన్స్‌ను బుధవారం మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి అధికారి బత్తిని మహేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పని విధానాన్ని, అంబులెన్స్‌లో ఉపయోగిస్తున్న పరికరాల పని విధానాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఘు, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను జయప్రదం చేయండి

- సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి



నవతెలంగాణ-తొర్రూరు
జాతీయ యువజన దినోత్సవం,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హార్ట్ ఫుల్ నెస్ ఆధ్యాత్మిక ధ్యాన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12న శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ముగ్గుల పోటీలు, సాంప్రదాయ వస్త్రాలంకరణ పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి కోరారు. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుని రీజియన్ చైర్మన్ డాక్టర్ వి.శారద పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని తొర్రూర్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయబడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి, షహనాజ్ మద్ది లింగమూర్తి, రాయిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యుపీటీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పండితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుపీటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, జిల్లా సభ్యులు సోనీ, శ్రీనివాస్, సతీష్ కుమార్, సురేష్ ఉపాధ్యాయులు రెహమాన్, లలిత, నాగేశ్వరరావు, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి,రఘుపతి, పుష్పలీల, నాగార్జున, సునీత, హరిచంద్, శ్రీలత, సరోజలు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ

నవతెలంగాణ-తొర్రూరు



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరామునివద్ద పూజింపబడిన అక్షింతలను బుధవారం తొర్రూరు పట్టణంలో అన్నారం రోడ్డు 1, 2 వార్డుల్లో గడప గడపకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు శివకుమార్, దారం కుమార్ స్వామి, డాక్టర్ తమ్మెర రామారావు, తూర్పాటి వెంకటేశ్వర్లు,రుద్రదేవ్, పల్లె కుమార్, జమున,నాళ్ళ క్రృష్ణమూర్తి, పప్పుశెట్టి సంతోష్,మేర్గు రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికావు



నవతెలంగాణ-చిన్నగూడూరు

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడం సరికాదని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు దుండి మురళి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సామాన్య కార్యకర్తగా ఉన్న నిన్ను జెడ్పీటీసీ స్థాయిగా తీసుకొచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లుగానే జెడ్పీటీసీ పదవి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాలుగా రాజకీయంలో ఉండి మాజీ మంత్రిగా, ఎమ్మెల్యేగా చేసిన రెడ్యా నాయక్‌ను విమర్శించే స్థాయి నీది కాదన్నారు. పార్టీలు మారాలనుకుంటే మారొచ్చని ఇలాంటి వాక్యాలు మళ్లీ పునరావృత్తమైతే ఊరుకునేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు శ్రీను, మండల కోశాధికారి యాకుబ్ రెడ్డి, ప్రసాద్, డానియల్, శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

- ప్రత్యేక అధికారి విజయకుమార్



నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు తప్పులు లేకుండా ఆన్లైన్ ప్రక్రియలో నమోదు చేయాలని ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. మండల వ్యాప్తంగా 4,691 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లోనే నమోదు ప్రక్రియ పూర్తిగా అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాం సుందర్, ఎమ్మార్వో మహబూబ్ అలీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలి : శ్రీనివాసరావు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో బుధవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. స్థానిక హైస్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత స్టడీ మెటీరియల్, సకల సౌకర్యాలతో అంకితభావం కలిగిన అధ్యాపక బృందంతో విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థులందరికీ స్కాలర్షిప్ బస్‌పాస్ సౌకర్యం అందజేయబడుతుందన్నారు. వేసవి సెలవుల్లో నీట్, ఎంసెట్ కొరకు ఉచిత కోచింగ్ 45 రోజులు ఇవ్వబడుతుంది అని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యాలు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ, ఎన్ఎస్ఎస్ కలిగిన ఏకైక ఇంటర్ కళాశాల తొర్రూరు అని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించబడుతుందని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి వ్యక్తిగత శ్రద్ధ చూపడం జరుగుతుందని, పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్లో చేరాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, మల్లయ్య, రామ్ బ్రహ్మచారి, శివరామకృష్ణ, అన్నపూర్ణ, అనిత, రాజేష్, అలీ పాల్గొన్నారు.



17లోగా ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్ పూర్తి చేయాలి

- తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఈనెల 17లోగా ఆన్లైన్ పూర్తి చేయాలని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న దరఖాస్తుల ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. దరఖాస్తుల ఆన్లైన్లో నమోదు చేయడంలో ఏలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని సూచించారు. తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో మొత్తం 6,377 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిలో ఇప్పటికే 4,480 దరఖాస్తులు ఆన్లైన్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నిదానాల్లో అన్నదానం గొప్పది : అమరలింగేశ్వరరావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ వోలం ప్రభుకిరణ్ దాతగా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా అన్నదానం చేయడం అభినందనీయమని, నెల రోజులపాటు నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, పాస్ట్ జడసీ యర్రం శ్రీరాములు, చింతా కరుణాకర్, గ్రేడ్-3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కొత్తకొండ ఆకాశ్ పాల్గొన్నారు.



భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి అమీనాపూరం, కేసముద్రం(స్టే) గోదా అమ్మవారికి అభిషేకం, అలంకరణలు, నూతన వధువుగా ముస్తాబు చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనములు, ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కూడారై 108 గంగాళములతో శ్రీ రంగనాథ స్వామికి ప్రసాదం సమర్పించి ధనుర్మాస సేవలలో పాల్గొన్న దంపతులకు ఆ ప్రసాదాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. 14 ఆదివారం జరుగు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణంకు భక్తులు పాల్గొని శ్రీగోదా రంగనాథుల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వోలం మురళీ, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ధర్మకర్తలు వోలం రాజేశ్వర రావు, వద్దిరాజు దేవేందర్, లక్కాకుల నర్సయ్య, శ్రీ విష్ణు సహస్ర నామపారాయణ బృందం పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

- కాంగ్రెస్ యువ నాయకుడు ధనసరి సూర్య



నవతెలంగాణ-గూడూరు

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని మంత్రి ధనసరి సీతక్క కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు ధనసరి సూర్య అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో కొమురం భీమ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల క్రీడలను ప్రారంభించారు వాలీబాల్, కబడ్డీ, షటిల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ ఏజెన్సీ యువత పట్టుదలతో క్రీడలతోపాటు చదువు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. జిల్లా స్థాయి క్రీడలను నిర్వహిస్తున్న కొమురం భీమ్ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజారాణి, సర్పంచ్ సంధ్య సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, కొమరం భీమ్ యూత్ అధ్యక్షుడు ఈసం రమేష్, పొట్టయ్య, దొరేగ వెంకటేశ్వర్లు పటేల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వాస్తవం వీరస్వామి, శ్రీ హనుమాన్ తండ ఉపసర్పంచ్ ఆంగోతి రమేష్, యూత్ సభ్యులు సోలం ప్రవీణ్, ఈసం మహేష్, కిషోర్, రంజిత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 11న మానుకోటలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని 30వార్డులోని గుండ్లకుంట కాలనీలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి చీపిరి యాకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ పేరుతో పేద ప్రజల మోసం చేసిందని, మానుకోట పట్టణంలో సుమారుగా 5200 మంది డబుల్ బెడ్ రూమ్‌ల కోసం దరఖాస్తు పెట్టుకుంటే కేవలం 200 మందికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి చేతులు దులుపుకొని మిగతా 5000 మందికి మొండి చేయి చూపిందని ఎద్దేవ చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనైనా పేదవారికి నిలువ నీడ కోసం ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలతోపాటు ఇంటి స్థలం లేని పేదవారికి ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ గృహాలు ఇచ్చే విధంగా ప్రభుత్వ పరిపాలన సాగాలని కోరారు. రేపు మానుకోట తహసీల్దార్ కార్యాలయం ముందు ఇంటి స్థలం లేని పేదవారికి ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో 30వ వార్డుకు చెందిన గుండ్లకుంట కాలనీ, హెూలీయ దాసరి బజార్, నందినగర్, హనుమంతరావు నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలకు చెందిన ఇంటి స్థలం లేని పేద ప్రజలందరూ పాల్గొని వ్యక్తిగత పిటిషన్ పెట్టుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వాధికారులు స్పందించి తక్షణమే పేదలకు నిలువ నీడ చూపాలని కోరారు, లేనియెడల పట్టణంలోని ఇంటిస్థలం లేని పేదలందరికీ సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పేద ప్రజల సమస్యలు పట్టించుకోక పోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి పూల సురేష్, కమిటీ సభ్యులు గుడ్ల బిక్షపతి, మచ్చ వెంకన్న, సూర్ణపు ముత్తయ్య, కందుకూరి రాంబాబు, చదువాల చంద్రకాంత్, కొమ్ము శ్రీనివాసు, పిట్టల ఉపేందర్, కుర్ర రవి, బేతపల్లి వెంకటాద్రి, దాసరి శ్రీనివాస్, గోగు రమేష్, అక్కేన పెల్లి రమేష్, పిట్టల ఉమ, బొల్లంపల్లి వీరస్వామి, కోటపాటి సైదులు, గుడ్ల కిరణ్, శ్రావణ్, గుజ్జునురి రేణుక, మౌనిక, మనిషా, యమునా తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

శివాజీ యువసేన ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో క్రికెట్ జిల్లా స్థాయి క్రీడలను మండల అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు తహసీల్దార్ మామిడి అశోక్, గూడూరు ఎంపీడీవో రోజారాణి, గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫణిధర్, సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి, గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగుడోత్ కొమ్మాలు, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చంటి స్వామి, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, పొన్నం వెంకన్న, యూనియన్ బ్యాంక్ ఎంప్లాయ్ గాదే సాగర్,శివాజీ యూత్ సభ్యులు నాగేల్లి వంశీకృష్ణ, జన్ను రాజు, కొండ శివ, రసమల్ల రంజిత్, ఎడ్ల దిలీప్ రెడ్డి, నితిన్ పాల్గొన్నారు.



విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి : తహసీల్దార్

నవతెలంగాణ-మరిపెడ

ప్రతీ విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని మండల తహసీల్దార్ డీ.సైదులు అన్నారు. బుధవారం జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే చెకుముకి పరీక్ష గోడ పత్రికను మరిపెడ మండల ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో ధన్‌సింగ్‌లు సీతారాంపురం ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న, అధ్యయన, హేతుబద్ధ ఆలోచనలు, పరిశోధనా శక్తి, శాస్త్రీయ దృక్పథంపెంపొందించుకోవడానికి చెకుముకి పరీక్ష నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని చెప్పారు. పాఠశాల స్థాయిలో 19, మండల స్థాయిలో 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 9,11 తేదీలలో ఈ పోటీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్, మరిపెడ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, చెకుముకి జిల్లా కన్వీనర్ ప్రవీణ్, జీవశాస్త్ర ఆర్పి సునీత, అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. వెంకన్న, మండల చెకుముకి కన్వీనర్ సుభాన్, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు డాక్టర్ రాజు, రామచంద్రయ్య, వెంకన్న, సుధాకర్, సునీల్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, హరి, సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు శ్రీరామ పాద అక్షింతలు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కేసు తండా కలకత్తా తండా భద్రతండలో అయోధ్య శ్రీరామ పాద స్పర్శ అక్షింతలు గడపగడపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మడిపెద్ద శ్రీను, వంకుడోత్ కటార్సింగ్, వాంకుడోత్ రమేష్, వాంకుడోత్ శ్రీనివాస్, వాంకుడోత్ సోమన్న, ధారావత్ కిషన్, వాంకుడోత్ రవి, ధారావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





నాయి బ్రాహ్మణుల హక్కుల సాధనకై ఉద్యమించాలి : విశ్వజంపాల

నవతెలంగాణ-గార్ల

సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అణిచివేతకు గురవుతున్న నాయీ బ్రాహ్మణులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నోపా వార్షిక క్యాలెండర్‌ను స్థానిక నాయకులతో విశ్వ జంపాల ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో చట్టసభలో నేటి వరకు నాయి బ్రాహ్మణులకు ప్రజా ప్రతినిధులుగా సీట్లు కేటాయించకపోవడం ఆయా రాజకీయ పార్టీల, ప్రభుత్వాల వివక్షపూరిత అణిచివేతకు చర్యగా అభివర్ణించారు. పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిన గత బీఆర్ఎస్ నాయకత్వం నాయి బ్రాహ్మణులను తమ అవసరాలకు అనుగుణంగా వాడుకొని వదిలేయడం హేయమైన చర్య అని, హక్కుల సాధన కోసం ఏకీకరణ దిశగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనిందర్, నోపా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, టి.శ్రీనివాస్, కార్యదర్శి టి. సదానందం, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మండలాధ్యక్షులు జంపాల సతీష్, నాయకులు కాశయ్య శాంతారావు, వీరబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



టీజీజెఎల్ఏ అధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవింద రావు మాట్లాడుతూ సంఘం ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థులను అధికంగా కళాశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రఘు బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రవీందర్, కార్యవర్గ అధ్యక్షులు బానోత్ జోగ్య నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, యూ.శ్రీనివాస్, సత్యనారాయణ, అధ్యాపకులు. జి.సోమన్న, ఏ.ప్రసాద్ రావు, జి.సుజాత, జి.రాంబాబు,ఎ.స్రవంతి, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం

- రావిరాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కృష్ణ



నవతెలంగాణ-నెల్లికుదురు

మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రావిరాల గ్రామ శాఖ అధ్యక్షుడు బండపల్లి కృష్ణ సీనియర్ నాయకుడు రాస వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని రావిరాల గ్రామంలో మృతి చెందిన మండలి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఆయన అందరితో కలిసి మెలిసి ఉండి ఎంతోమందికి సహాయపడేదని, ఆయన మృతి బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలన్నారు. కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దిండు యాకంతం, నాయకులు బత్తిని పార్థ సారధి, పబ్బ వెంకన్న, పబ్బ సూర్యప్రకాష్, దాసరి యాకన్న, వద్ది నరేష్, కత్తుల సాగర్, సందీప్, అక్కర సాగర్, తీగల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా విశ్వహిందూ దినోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు గ్రామ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విశ్వహిందూ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్ తెలిపారు. బుధవారం ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో విశ్వహిందూ దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను ఉపాధ్యాయురాలు మహేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. హిందీ ప్రతీ విద్యార్థి నేర్చుకున్నట్లయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఏలాంటి కార్యక్రమాలలోనైన పాల్గొని సమస్త విషయాలను నేర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బి.బిక్షపతి, కే. బిక్షపతి, జబ్బర్, నరసయ్య, జయప్రకాష్, మోహన్ బాబు, స్రవంతి, మహేశ్వరి, కిషన్, అనిత తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' దినపత్రికతో సామాజిక చైతన్యం

- తహసీల్దార్ వీరంగటి మహేందర్, ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

'నవతెలంగాణ' దినపత్రికతో సమాజంలో సామాజిక చైతన్యం వెల్లివిరుస్తుందని తహసీల్దార్ వీరంగటి మహేందర్,ఎస్సై రాజు అన్నారు. 2024 నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమాజంలో దినపత్రికలో నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలన్నారు. 'నవతెలంగాణ' దినపత్రిక ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడుతుందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడుతుందన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన 'నవతెలంగాణ' దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిర్విరియామంగా కృషి చేస్తుందని కొనియాడారు. ప్రజాస్వామ్య పాలనలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా పత్రికలు యదార్థ ప్రత్యేక కథనాలు రాయాలని సూచించారు. ప్రభుత్వానికి సూచనలు చేయడంలో పత్రికలు కీలకంగా వ్యవహరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, ఆర్ఐ భూక్యా లష్కర్, సీనియర్ జర్నలిస్ట్ రంగు లక్ష్మణ్, నవతెలంగాణ విలేకరి సుంకరి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



పథకాలు పేదలకు అందే విధంగా పని చేయాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పథకాలు పేదలకు చేరే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని వారిసమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా సీపీఐ నాయకత్వం పని చేసి ప్రజలకు దగ్గరై పార్టీని విస్తరింప చేసుకోవాలన్నారు. నూతన ప్రభుత్వం రైతు బంధు నగదుని రైతుల ఖాతాలలో త్వరగా జమ చేయాలని, రెండు లక్షల రుణమాఫీకి మార్గదర్శకాలను రూపొందించి అమలు చేయాలని కోరారు. పార్టీ సభ్యత్వాన్ని నాయకత్వానికి అందించి త్వరితగతిన సభ్యత్వం పూర్తిచేసి, నూతన సభ్యుల చేర్పించడానికి కృషి చేస్తూ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీపీఐ వీరోచిత పోరాటాల ఘన చరిత్రను ప్రజలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, పోలేపాక వెంకన్న, నారాయణ, అంజి, రమేష్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-మరిపెడ

2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు ఈ నెల 20 వరకు గడువు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న వారు ఈ ప్రవేశాలకు అర్హులని, ఫిబ్రవరి 11న రాత పరీక్షలకు ఉంటుందన్నారు. మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకొని ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తు ఫీజు రూపాయాలు 100 చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. http:lltgcet. cgg. gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలని తెలిపారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు ఆహ్వానం..

తెలంగాణ మోడల్ స్కూల్ మరిపెడలో 6 నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షల కోసం ఈనెల 12 నుండి ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 6వ తరగతిలో 100 సీట్లు, 7 తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీలను అనుసరించి భర్తీ చేయనున్నట్లు తెలిపారు. హాల్ టికెట్స్ ఏప్రిల్ 1న డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. 7న ప్రవేశ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. వివరాల కొరకు పాఠశాల ఆఫీసు యందు సంప్రదించాలన్నారు.

సహకార సంఘ చట్టాలపై అవగాహన అవసరం

- జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్



నవతెలంగాణ-మహబూబాబాద్

చట్టాలపై సరైన అవగాహన ఉన్నప్పుడే వాటిని సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని, అవగాహన కోసమే శిక్షణ అనేది ఉపయోగపడుతుందని సయ్యద్ ఖుర్షీద్, జిల్లా సహకార అధికారి మహబూబాబాద్ తెలియజేశారు. బుధవారం ఐడీఓసీ కలెక్టరేట్‌లో సహకార సంఘాల సిబ్బందికి సహకార సంఘాల చట్టం రూల్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకతీయ సహకార శిక్షణ కళాశాల వరంగల్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో జిల్లా సహకార అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలను తమ తమ సంఘాలలో అమలు చేసి, సంఘాల రికార్డులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కాకతీయ సహకార కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.యాకూబ్ శిక్షణార్థులకు శిక్షణ సామాగ్రిని అందజేశారు. కాకతీయ సహకార కళాశాల పనితీరు, శిక్షణకు వారు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పి.రాజయ్య, ఎస్.వెంకటేశ్వర్లు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.వి రాజశేఖర్ రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు ఎం.ప్రవీణ్, డి.రాజేష్, సయ్యద్ గౌస్, సీనియర్ ఇన్స్పెక్టర్‌లు ఎండి.యాకోబు అలీ, అఫ్జలుద్దీన్ శ్రీనివాస్, గోపీనాథ్, రాణి శ్రీలక్ష్మి, వివిధ సంఘాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గార్ల

ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేపట్టనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక రైతు వేదికలో గురువారం ఉదయం 10 గంటలకు కళ్యాణలక్ష్మీ, షాద్ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు విజయవంతం చేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నవతలెంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పూట ఉల్లాసభరిత వాతావరణంలో విద్యార్థుల సమయంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం మధ్యాహ్న సమయంలో సభ కార్యక్రమం ఏర్పాటు చేసి ఇరు పాఠశాలల విద్యార్థి ఉపాధ్యాయులు వారి వారి మనోభావాలను విద్య బోధనలో ఉండే సాధకబాధకాలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా పట్టి ప్రవీణ్, పీఈటీగా బాసాని అభిక, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే పవన్, పిఈటిగా సాగర్, ఉపాధ్యాయునిగా సులేమాన్, అటెండర్‌గా చందు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విలాసరావు, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా కట్టుదిట్టంగా రూపొందించాలి

- మార్చి 14 వరకు డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా కట్టుదిట్టంగా రూపొందించాలని, ఫిబ్రవరి 6 లోపు ఫారం-18 (ఆన్లైన్/ఆఫ్ లైన్) ద్వారా నూతన పట్టభద్ర ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదుపై తహసిల్దార్‌లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న పట్టభద్రులంతా ఫిబ్రవరి 6 లోపు ఫారం 18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఆన్ లైన్ ద్వారా లేదా మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి మండలంలో పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రా లకు ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. 2023 నవంబర్-1 ప్రామాణికంగా ఓటరు జాబితా రూపొందిస్తున్నామని, 2020 నవంబర్-1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్ట భద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా రూపకల్పనపై జనవరి 15, జనవరి 25 తేదీల్లో రెండుసార్లు వార్తాపత్రికల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని అన్నారు. ఫిబ్రవరి 6 లోపు ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన చేస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరిస్తామని అన్నారు. మార్చి 29 లోపు అభ్యంతరాలను పరిష్కరించి ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు జిల్లా ఫిషరీస్ అధికారి అవినాష్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, ఏడు మండలాల తాసిల్దార్లు, డీటీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారం సమక్క-సారలమ్మల జాతరకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజతో కలసి మేడారంలోని జంపన్న వాగు వాచ్ టవర్స్, హరిత హెూటల్, పగిడిద్దరాజు, గోవిందరాజు భవనాలు, మీడియా పాయింట్ వాచ్ టవర్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హరిత హెూటల్ పునరుద్ధ పనులు వెంటనే చేపట్టాలని, ఈ నెల చివరి వరకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క, సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజు భవనాలలో పారిశుధ్య నిర్వహణ ఎప్పటి కప్పుడు నిర్వహించి, జాతరకు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయత్‌రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్‌దే...

- ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి





మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.10 లక్షల వైద్యాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టిన ఘనత కాంగ్రెస్‌దే నని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేకేఎంఎస్ ప్రసాద్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10లక్షలకు పెంచిందని అన్నారు. ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని హాస్పిటల్లో వైద్య సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మారై స్కానింగ్ మిషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పర్మిషన్ తీసుకున్నట్టు చెప్పారు. నియోజకవర్గ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే విధంగా చూస్తానని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కేకేఎంఎస్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, హాస్పిటల్ ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్, డాక్టర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

రేగొండ : మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని రేపాక గ్రామంలో కింగ్స్ 11 యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోదపడతాయని అన్నారు. క్రీడల వల్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవచ్చని, క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిన వారు నిరాశ పడకుండా, రేపటి గెలుపే ధ్యేయంగా క్రీడల్లో పాల్గొని కృషి చేయాలని అన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని గ్రామానికి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు యువతకు పిలుపునిచ్చారు. సర్పంచ్ పొన్నగంటి తిరుపతి, ఉపసర్పంచ్ గుల్ల తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పున్నం రవి, క్యాతం సదయ్య, నాంసాని రాంబాబు, బొజ్జం రవి, పట్టెంశంకర్ , కొలెపాక సాంబయ్య, క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆటపాటలతో పాఠాలు నేర్పాలి : సీడీపీఓ

నవతెలంగాణ-చిట్యాల

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటపాటలతో పాఠాలు నేర్పించాలని సీడీపీఓ అవంతి అన్నారు. బుధవారం చిట్యాల రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ అవంతి హాజరై అంగన్‌వాడీ టీచర్స్‌కు పలు విషయాలపై అవగాహన కల్పించి ఆమె మాట్లాడారు. 3-6 సంవత్సరాల పిల్లలకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సమయపాలన పాటిస్తూ ఆటలు, పాటలు కథలు మంచి అలవాట్లు, సృజనాత్మక కార్యక్రమాలు చేయించాలన్నారు. ప్రతి రోజు యూనిఫామ్‌తో ఉండాలని శిక్షణ ఇచ్చారు. మొగుళ్ళపల్లి సూపర్వైజర్ రజిత హాజరై పిల్లలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద 30 మంది అంగన్‌వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా రాధాకృష్ణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



రేషన్ డీలర్ల సంఘం మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాధాకృష్ణను,ప్రధాన కార్యదర్శిగా వంగ ధనలక్ష్మిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా వలసాని వీరయ్య, కోశాధికారిగా తమ్మిశెట్టి ఆగయ్య, సహాయ కార్యదర్శి గా దర్శనాల లక్ష్మీనారాయణ,కార్యదర్శిగా మంద నరేష్, సలహాదారుగా నగలగాని విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు రాధాకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాతకు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.



జ్వాలాయూత్ సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-మంగపేట

ఆపదలో ఉన్న వారికి తమ వంతుగా సహకరిస్తూ యువతకు ఆదర్శం గా నిలుస్తున్న జ్వాలా యూత్ సేవలు అభినందనీయమని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ఆదిలాబాద్‌కు బదిలీ అయిన ఎస్పీ గౌస్ ఆలంను బుధవారం క్యాంప్ కార్యాలయంలో జ్వాలాయూత్ అధ్యక్షుడు కోడెల నరేష్, జ్వాలాయూత్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి వీడుకోలు పలికారు. ఈ కోడెల నరేష్ మాట్లాడుతూ ఏటూరునాగారం పరిధిలో ఏఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన గౌస్ ఆలం ఆరు మండలాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. అనంతరం మండలంలో పేద ప్రజలకు జ్వాలా యూత్ ద్వారా అందిస్తున్న సేవలను గుర్తించిన ఓ యూట్యూబ్ చానల్ వారు గౌస్ ఆలం చేతుల మీదుగా నరేష్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్వాలాయూత్ ట్రస్ట్ గౌరవ సలహాదారు కోలగట్ల నరేష్ రెడ్డి, గోలి నరేష్, మద్దెల రాజేంద్రప్రసాద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

'హేనా ఉస్మాన్'కు జిల్లా కలెక్టర్ స్వాగతం

నవతెలంగాణ- ములుగు



మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హేనా ఉస్మాన్‌కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా లో నిర్వహిస్తున్న విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర గురించి చర్చించారు. అందుకు ముందు స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హేనా ఉస్మాన్, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం ములుగు రాజ్‌కుమార్, అబ్దుల్ రహీమ్, ఆర్ఎం, రూరల్ ఎస్‌బిఐ, బీఎంలు బిక్షపతి, జనార్దన్‌తోపాటు సుమారు 240 మంది పాల్గొన్నారు.

10వ తరగతి ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని

నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడారు. పాఠశాలల్లో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. లక్ష్య అమలులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనంగా ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తూ రాష్ట్రంలో వార్షిక పరీక్ష ఫలితాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించి తొలి మెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతిరోజు తమ పరిధిలోని ఏదో ఒక పాఠశాలను సందర్శించి పర్యవేక్షించి స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, రమాదేవి, సాంబయ్య, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, సురేందర్, దివాకర్, రాజేష్, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

10/10 జీపీఏ సాధనకు కృషి చేయాలి

- జిసిడిఓ రమాదేవి

ఏటూరు నాగారం ఐటీడీఏ

కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 10/10 జిపిఏ సాధించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిసిడిఓ రమాదేవి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక క్లాస్‌లు తీసుకొని వారిని చదువులో రాణించే విధంగా చూడాలన్నారు. ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించి అనుమతించాలన్నారు. పాడైపోయిన ఆహారం ఉంటే బయట పడేయాలన్నారు. కూరగాయాలు, పాలు, ఇతర ఆహార వస్తువుల తనిఖీలు చేస్తుండాలన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే పత్రికలు

- నవతెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరణలో తహసీల్దార్ సుమన్

నవతెలంగాణ-చిట్యాల



ప్రజా సమస్యల పరిష్కారానికే పత్రికలు కృషి చేస్తాయని చిట్యాల తహసీల్దార్ సుమన్ అన్నారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్-2024 విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేది పత్రికలేనని అన్నారు. పత్రికల వల్ల ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. మారుమూల గ్రామల సమస్యలను సైతం ఎంతో ధైర్యంగా వెలికి తీసి తమ కలంతో పరిష్కారానికి విలేకర్ల కృషి ఎనలేనిదని అన్నారు. ప్రభుత్వాధికారులను ఎప్పటికప్పుడు సంసిద్ధం చేస్తూ సమస్యల పరిష్కారానికి వార్తలు, కథనాలను రాస్తు ప్రజల్ని చైతన్య పరుస్తూ నిస్వార్థంగా పనిచేసే వారే విలేకర్లు అన్నారు. పత్రికలను కాపాడగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఎంపీఓ రామకష్ణ, నవతెలంగాణ విలేకరి సత్యనారాయణ, ఇతర విలేకర్లు చింతల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్ఫూర్తి, తపన పెరుగుతుంది

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ- ములుగు




క్రీడలతో స్ఫూర్తి, తపన పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పెడాకుల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను అశోక్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో ముఖ్యమని అన్నారు. క్రీడాకారులందరూ వినియోగించుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిచంద్ర, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతనిపుల బిక్షపతి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ రియాజ్ మీర్జా, పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లల భరత్, ఓబిసి చైర్మన్ ఓం ప్రకాష్, రేవంత్, మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రాజు, గండె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దళారులపై చర్యలు తీసుకోవాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారం మల్లయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



నిబంధనలకు విరుద్ధంగా పత్తి, వరి కొనుగోలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారం మల్లయ్య డిమాండ్ చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పేద రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కొంతమంది దళారులు పెట్టుబడి సాయం పేరుతో పేద రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంద స్తుగానే డబ్బులు ఇచ్చి వారి పంటలు పండగానే సన్న, చిన్నకారు రైతుల వద్ద పత్తి, వరి కొనుగోలు చేసి వడ్డీల రూపంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పత్తి, వరి కొనుగోలు చేసి పేద రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పొలు రాజు, మేడి చైతన్య

- నూతన కార్యవర్గాన్ని సత్కరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్

నవతెలంగాణ -ములుగు



హైదరాబాద్ కేంద్ర సంఘం కార్యాలయంలో టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా టీఎన్జీవోస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఎన్నికల నియామవళి ప్రకారం రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎన్నికల నియమాధికారి కస్తూరి వెంకటేశ్వర్లు సారథ్యంలో జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తి చేశారు. ములుగు జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులుగా పోలురాజు, కార్యదర్శి గా మేడి చైతన్య అసోసియేట్ అధ్యక్షులు ఆర్ రాజేశ్వరరావు, కోశాధికారిగా లాల్‌నాయక్, ఏ కుమార స్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా మహేందర్, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీధర్ రావు, జాయింట్ సెక్రెటరీలుగా భూపాల్‌రెడ్డి, కే సరిత, కృష్ణ, పి శ్రీవాణి, ఆర్గనైజ్ సెక్రటరీగా శంకర్, కే ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రెటరీగా హరీష్, కల్చర్ సెక్రటరీగా మిర్జా, ఆఫీస్ సెక్రటరీగా, ఈసీ మెంబర్లుగా బి సతీష్ కుమార్, వర్మాతోపాటు 18 మంది సెక్రటరీలను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శి లను కమిటీ మెంబర్‌లను ఘనంగా సన్మానించారు.

కాళేశ్వరం ఆలయ హుండీల లెక్కింపు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల పరిధి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం హుండీలను బుధవారం కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ డి అనిల్ కుమార్ పర్య వేక్షణలో లెక్కించారు. 69 రోజులకు గాను రూ.23, 58,715 ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ రేవల్లి మమత, ధర్మకర్తలు కే రామ్‌రెడ్డి, కే దేవేందర్, బండి రాజయ్య, శ్యామసుందర్ దేవుడా, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ ప్రసాద్, దేవస్థానం సిబ్బంది, శ్రీ రాజరా జేశ్వరి సేవా సమితి కామారెడ్డి సభ్యులు 139 మంది, శ్రీ ముక్తీశ్వర సేవా సమితి రాగినేడు సభ్యులు 13 మంది, శ్రీ భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు(హైదరాబాద్), దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు విడుదల చేయాలి : ఎస్టీయూ

నవతెలంగాణ- ములుగు



రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష పరిధి ఉద్యోగులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, కార్యాలయ.సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది, కేజీబీవీ ఉద్యోగ ఉపాధ్యాయులకు గత రెండు నెలల వేతనాలు (నవంబర్, డిసెంబర్) ఇప్పటి వరకు విడుదల చేయలేదని వెంటనే విడుదల చేయాలని ఎస్టియు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ ఒక ప్రకటన లో కోరారు.

హ్యాండ్ పంప్ పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం!



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే సందర్శకులకు తాగునీరందించే చేతిపంపుల మరమ్మతులు(బోర్లను) శుభ్రపరచడంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. 2022లో చేతిపంపులకు మూతలు పెట్టాల్సిన అధికారులు కొన్నింటిని పెట్టకుండానే వదిలేశారు. అనంతరం వాటిని వినియోగం తీసుకురావడానికి కష్టతరంగ మారింది. హ్యాండ్ పంపు లోపల ఉండే చెత్తాచెదారం, మురుగు నీటిని తొలగిం చకుండా, క్రషింగ్ చేయకుండానే మళ్లీ రీ ఫిట్టింగ్ చేస్తున్నారు. ఈ శుభ్రం చేసేటపుడు జియాలిస్టులు పర్యవేక్షణ చేపట్టాల్సి ఉండగా వారు ఎక్కడ కనబడిన దాఖలాలు లేవు. బావులలో బోరు బావులలో క్లోరినేషన్ చేపట్టడం లేదు. అశుభ్రత నీటిని తాగి ప్రజలు అస్వస్థతకు గురైయ్యే అవకాశం ఉన్నది. సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి శుద్ధి మంచినీటి అందించాలని సందర్శకులు కోరుతున్నారు.

కాటారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

పురుగుల మందు డబ్బాతో బాధిత కుటుంబం
కోర్టులో వివాదం ఉన్న భూమికి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓ కుటుంబం పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగింది. తమ భూమిని ఇతరులకు పట్టా చేయడంతో కోర్టును ఆశ్రయించామని ఈ క్రమంలోనే తమకు తెలియకుండానే అధికారులు రిజిస్ట్రేషన్ చేశారని కాటారంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి శ్యామలతో ఆమె కుమార్తెలు పూజ,తేజోరాణి బుధవారం ఆందోళన చేపట్టారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... కాటారం రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 202/ఏలో తోటపల్లి వెంకటరెడ్డికి 4 ఎకరాల 3 గంటల భూమి ఉంది. ఇందులో నుంచి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం 20 గుంటల భూమిని అధికారులు సేకరించారు. 2022 డిసెంబర్‌లో అప్పటి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాస్ పలుమార్లు వెంకట్ రెడ్డిని పిలిచి భూమిని పట్టా ఎలా చేసుకున్నావని ప్రశ్నించారు. పైప్ లైన్ కింద పోయిన 20 గుంటలను ధరణిలో తీసివేయాలి కదా అంటూ డిసెంబర్ 30న స్లాట్ బుక్ చేయించి పేపర్లపై తహసీల్దార్ సంతకాలు చేయించారు. సాయంత్రం ఆన్ లైన్ ధరణి వెబ్ సైట్ లో వెంకట్ రెడ్డి కూతురు చూడగా ఆయన పేరిట కేవలం 1 ఎకరం 27 గంటల భూమి ఉంది. తోటపల్లి సమ్మయ్య కు 1 ఎకరం 8 గంటలు, తోటపల్లి దేవేందర్‌కు 1 ఎకరం 8 గంటలు ఉన్నట్లు గుర్తించి తండ్రితో చెప్పింది. దీంతో వెంకట్ రెడ్డి తహసీల్దార్‌ను సంప్రదించగా నీకే చేస్తానంటూ దాటవేశాడు. ఈ క్రమంలో ఆయన బదిలీ అయ్యారు. తన భూమిపై జరిగిన విషయంపై వెంకట్ రెడ్డి పోలీస్ స్టేషన్‌తోపాటు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. దీనిపై ప్రస్తుత తహసీల్దార్ నాగరాజు సమాచారం ఇస్తూ గతంలో పట్టా మార్పిడి చేసుకున్న తోటపల్లి సమ్మయ్య వేరొకరికి పట్టా మార్పు చేయాలని స్లాట్ బుక్ చేసుకున్నాడని తెలిపారు. ఈ భూ వివాదంలో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టామని ఇటీవల హైకోర్టులో రిట్ పిటీషన్ కూడా దాఖలు చేశామని అన్నారు. అలాంటప్పుడు ఈ నెల 9న పట్టా మార్పిడి ఎలా చేస్తారని వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలోనే అతడి భార్య,కూతుళ్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాలో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఘటనపై తహసీల్దార్ నాగరాజు పోలీసులకు సమాచారమివ్వగా కాటారం ఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో అక్కడకు చేరుకుని నిరసన కారులతో మాట్లాడారు అనంతరం తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ పట్టా కలిగి



ఉన్నవారు స్లాట్ బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేయాల్సిందేన్నారు. రెండున్నర నెలలుగా పెండింగ్ పెడుతున్నారంటూ పట్టాదారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడని,కలెక్టర్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ చేశామని స్పష్టం చేశారు. ఆ భూమిపై కోర్టు ద్వారా స్టేటస్ కో గాని,ఇంజక్షన్ ఆర్డర్ కానీ ఏమీ లేవని, రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నవారికి ధరణి రూల్స్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలసిందేన్నారు. తాను ఈ భూమి విషయంలో ఏ పొరపాటు చేయలేదని తెలిపారు .దీంతో పోలీసులు మహిళల వద్ద ఉన్న మందు డబ్బాను తీసుకొని కలెక్టర్‌కు విన్నవించాలని, కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకోవాలని చెప్పి ధర్నా విరమింపజేశారు.



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ వాణిశ్రీ

నవతెలంగాణ -తాడ్వాయి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. తాడ్వాయి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మొదట మండల వ్యవసాయ శాఖ అధికారి కోరిక జై సింగ్ మాట్లాడుతూ యాసంగి వరి సాగు చేసుకునే రైతులు ఎకరాలకు 20 కేజీల జింక్ సల్ఫేట్‌ను వాడుకోవాలని అన్నారు. రైతులు ఆరుగాలం పండించే వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లోని రైతులు వరి ధాన్యాన్ని విక్రయించా లన్నారు. ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ జతపరిస్తే విద్యుత్తు 100 యూనిట్ల వరకు ఫ్రీగా వాడుకోవచ్చు అన్నారు. బకాయిలు ఉన్నవారు కూడా చెల్లించాలని సూచించారు. అన్ని గ్రామాలకు పల్లెవెలుగు బస్సును నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు అడిగిన పలు ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు సమాధానమిచ్చారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళ టీచర్‌కు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



సాయిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా కాళేశ్వరం జోనల్ మల్హర్ మండలంలోని ఎఫ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాటశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు దేవర సంధ్యారాణ గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు, అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి పూలే జీవిత చరిత్ర గ్రంథం అందజేసినట్లు ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందజేసీనట్లు తెలిపారు.

స.హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

కాటారం తహసీల్దార్ నాగరాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు



సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కషి చేయాలని కాటారం తహసీల్దార్ నాగరాజు పిలు పునిచ్చారు. బుధవారం తహ సీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెం డర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొ నేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్కిస్ బానో కేసు పట్ల సుప్రీం తీర్పు హర్షనీయం

నవతెలంగాణ- ములుగు

బిల్కీస్ బానో కేసు పట్ల సుప్రీం తీర్పు హర్షనీయమని ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీలు నేతలు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. 2002లో గుజరాత్‌లో బిల్కిస్ బానో ముస్లిం యువతిని 11 మంది దుండగులు సామూహిక అత్యాచారం చేసి ఆమె కుటుంబ సభ్యులు ఏడుగురిని హత్య చేశారని, ఈ విషయంలో అప్పటి కోర్టు పరిశీలన చేసి 2012లో 11 మందికి యావత్ జీవ కారాగార శిక్ష విధించిందన్నారు. 2022 ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం వీరికి క్షమాభిక్షపెట్టి విడుదల చేసిందని, దీనిపై ప్రజాస్వామ్యవాదులు, బిల్కిస్ భానో సుప్రీంకోర్టుకు వెళ్లగ దోషులకు యావత్ జీవ కారాగార శిక్ష వేస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జన్ను రవి మాదిగ, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు రియాజ్ మీర్జా, జిల్లా కోఆప్షన్ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, కుద్బుద్దీన్ నదులూరి రమేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి అనిల్, బోడ రాములు తదితరులు పాల్గొని సీట్లు పంచుకున్నారు.

విద్యుత్ లైన్ల కోసం అడ్డగోలుగా చెట్ల నరికివేత !

నవతెలంగాణ-చిట్యాల



విద్యుత్ లైన్‌ల కోసం చెట్లను నరికి వేస్తున్న సంఘటన మండల కేంద్రంలో నెలకొంది. మండల కేంద్రంలో నూతన విద్యుత్తు లైను వేసేందుకు చెట్లు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామంలోని చెట్లను నరికి వేస్తున్నారు. హరితహారం లో భాగంగా ప్రజాధనాన్ని వెచ్చించి రోడ్లకు ఇరువైపులా ఏలాంటి ముందు చూపు లేకుండా అధికారులు ఇష్టారాజ్యంగా ప్రజల సొమ్మును వృథా చేస్తూ మొక్కలను నాటారు. వాటిని పెంచేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేశారు.సుమారు 6 సంవత్సరాలు పెంచి అడ్డుగా ఉన్నాయని అధికారులు నరికి వేయడంతో ప్రజలు తీవ్ర పట్ల ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నాటే ముందే గ్రామ అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత విద్యుత్ అధికారులతో చర్చలు జరిపి విద్యుత్ తీగలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి మొక్కలు నాటితే ఈరోజు చెట్లు నరికివేసే దుస్థితి రాకపోయి ఉండేదని ప్రజలు పేర్కొంటున్నారు. చెట్లను సంరక్షించడంలో ఉన్న తాధికారులు విఫలమయ్యారని ప్రజలు పేర్కొంటున్నారు. గత 8 సంవత్సరాల నుండి మండల కేంద్రంలో అనేక దఫాలుగా అనేక మొక్కలు నాటారు. ఇప్పుడు పెరిగిన చెట్లను నరికి వేయడంతో మండల కేంద్రంలో పచ్చదనం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఒక చెట్టును తీసివేస్తే దానికి బదులు ఐదు చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకుంటే గ్రామాల్లో పచ్చదనం నెలకొంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్ చెట్లు నరికి వేస్తే వారిపై చర్యలు తీసుకుని, చెట్లను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ఐఏఎస్ అధికారి హీమా ఉస్మాన్ అన్నారు. ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హీనా ఉస్మాన్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, కుళాయి కనెక్షన్లు. పీఎం జందాన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం స్వామి ది యోజన, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్. బ్యాంకు మేనేజర్లు, ఐకెపి సిబ్బంది, తపాలా కార్యాలయ సిబ్బంది, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టాటా మ్యాజిక్, ఇల్లు దగ్ధం కేసులో ముగ్గురు పై కేసు.. ఒకరు అరెస్ట్

నవతెలంగాణ-రేగొండ

ఇల్లు దగ్ధం, టాటా మ్యాజిక్ తగలబెట్టిన కేసులో ముగ్గురుపై కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు చిట్యాల సిఐ వేణు చందర్ బుధవారం తెలిపారు. మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీధర్‌రావు తన భార్య ఊరైన బావ్‌సింగ్‌పల్లి గ్రామం నుండి తన భార్యను గూడెపల్లి గ్రామానికి చెందిన బైకానీ రాజేందర్ తీసుకవెళ్లాడని అనుమానంతో రాజేందర్‌కు చెందిన ఇల్లును తాళం పగల కొట్టి ఇంటిలో ఉన్న సామాన్లు ధ్వంసం చేశాడు. పల్సర్ బైక్, టాటా మ్యాజిక్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టి శ్రీధర్ పరారయ్యాడు.

బుధవారం ఉదయం కొడవటంచ గ్రామంలో రేగొండ పోలీ సులు పెట్రోల్ నిర్వహిస్తుండగా అనుమానా స్పదంగా కనిపించడంతో అతన్ని పట్టుకొని విచా రించగా నేరం ఒప్పుకున్నాడు. అతనికి సహకరిం చిన అతని అన్న లింగంపల్లి లింగారావు, కొడుకు లింగంపల్లి రాజుపై కేసు నమోదు చేశామని వారు పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. కాగా ఏ1 నిందితుడు శ్రీధర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలు చేసే వారిపై పోలీసు కఠిన చర్యలు తీసుకుంటారని సీఐ హెచ్చరించారు.

ఆదివాసీ మహిళకు ఆర్థిక స్వాలంభన, స్వయం ఉపాధికి శిక్షణ

నవతెలంగాణ- తాడ్వాయి



ఆదివాసీ గిరిజన మహిళలకు ఆర్థిక స్వాలంభన, స్వయం ఉపాధికి శిక్షణ ఇస్తున్నట్టు గ్రామీణ పేద నిర్మూలన సంస్థ సెర్ప్ డీఆర్‌డీఓ అరుణ్ జ్యోతి తెలిపారు. బుధవారం నర్సాపూర్ శ్రీ శక్తి వివో ఆధ్వర్యంలో రైతు వేదిక భవనంలో ఇప్పపువ్వు లడ్డూలు, రాగిసంకటి, రాగి లడ్డూలు రాగి జావా, సజ్జ లడ్డూలు,మురుకులు తయారీ కార్యక్రమం నిర్వహించారు. నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ములుగు జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సమన్వయంతో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. చిరుధాన్యాల ద్వారా ఆహార పదార్థాలు తయారీ కేంద్రాల ద్వారా ఆర్థికంగా ఎదగాలన్నారు. ఏజెన్సీలో దొరికే ఇప్పపు, చిరుధాన్యాలతో వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని, ఆహార పదార్థాలను తయారు చేసి ఆ పదార్థాలను మేడారం జాతరలో స్టాల్‌లో విక్రయించాలన్నారు. కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండ పొదుపుతో పాటు వివిధ రంగాలలో శిక్షణ పొంది ఉపాధి పొందాలని అన్నారు. తద్వారా కుటుంబానికి మహిళలు ఆర్థికంగా తోడ్పడు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంకిడి నరసింహస్వామి, సిరి ఆర్గనైజేషన్ శ్రీనివాస్, ట్రైనర్ స్వరూప, ఐకెపిసిసి సుజాత, సిసిఎస్, వివోఏఎస్, ఎస్టీహెచ్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహనా సదస్సు

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కలెక్టర్, డీఎం హెచ్ఓ, డ్యాప్కో సహాయ సహకారం తో కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా బుధవారం జంగాలపల్లి అంగడి, ములుగు బస్టాండ్ సెంటర్‌లో ఎయిడ్స్ వ్యాధి పట్ల కళా ప్రదర్శనలు నిర్వహించారు. రక్షణ లేని సెక్స్, కలుషిత రక్తమార్పిడి, కలుషిత సూదులు తదితర వాటి ద్వారా ఎయిడ్స్ సంక్రమిస్తుందని అన్నారు. తల్లికి హెచ్ఐవి ఉంటే పుట్టపోయే బిడ్డకు వస్తుందని, హెచ్ఐవి అంటువ్యాధి కాదని అన్నారు. సుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ అనానరు. హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి ఏమి రేపిన్ అనే మందు ద్వారా పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చునని అన్నారు. గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలన్నారు.హెచ్ఐవి బాధిలను హింసించకుండా ఆదరించాలన్నారు. కళాకారులు, పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాప్కో డీపీఎం స్వప్న, మాధురి, మారి స్వచ్ఛంద్దసేవ సంస్థ డీఆర్పి జ్యోతి, కరుణ మైత్రిపాజిటివ్ నెట్వర్క్, విహాన్, తిరుపతి, వైఆర్జీకే లింక్ వర్కర్స్ కిషన్, రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాంప్లెన్స్, పోస్టర్స్ రక్త పరీక్షలు నిర్వహించారు.కళాకారులు. పోలేపాక సందీప్, కరుణాకర్, శంకర్, రజిని, వెన్నెల పాల్గొన్నారు.

బస్టాండ్ ఏర్పాటు చేయాలి : ఆప్

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని, బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు రోడ్ల మీద నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కోరారు. బుధవారం స్థానిక బస్టాండ్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. కాటారం అభివృద్ధి అవుతున్న ప్రాంతం అని, ఇక్కడ బస్టాండ్ అవసరమని అన్నారు. బస్సుల కోసం రోడ్లమీద నిలబడి ప్రయాణికులు ఎదురు చూడడం వల్ల, ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం స్పందించి వెంటనే బస్టాండ్ నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా కన్వీనర్ కొండ్ర సాయి తేజ, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాన్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ మద్యం పట్టివేత?

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనీ కుదురుపల్లి గ్రామంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జీరో మద్యం అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. బుధవారం జయశంకర్ మహాదేవపూర్ మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారులు సూరారంతోపాటు పలు గ్రామాలలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు తెలిసింది. కుదురుపల్లి గ్రామంలో ఓ కిరాణం షాపులో మద్యం విక్రయిస్తున్నట్లు తెలవడంతో దాడులు నిర్వహించగా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జీరో మద్యం బాటిళ్ల లభ్యమైనట్టు సమాచారం. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారిని వివరణ కోరడానికి ప్రయత్నించగా కొంతమందిని అదుపు తీసుకొని విచారణ చేపట్టినట్టు సిఐ తెలిపారు. మరోవైపు ఇతర రాష్ట్రంకు చెందిన మద్యం బాటిల్లు మండలంలో లభ్యమవడంతో ఈ విషయం మండల వ్యాప్తంగా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

అర్హుల ఎంపీకే లక్ష్యంగా..

ఇంటింటా సర్వేకు సిద్ధం, ముమ్మరంగా దరఖాస్తుల కంప్యూటీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తియి కంప్యూటికరణ కొనసాగుతోంది.ఈనెల 16వరకు పూర్తి చేయాలని అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నిర్ణీత సమయానికి పూర్తి చేస్తే తరువాత అర్హుల ఎంపిక ప్రక్రియ మొదలు కానుంది.మండల వ్యా ప్తంగా 9,192 దరఖాస్తులు వచ్చాయి. ఎక్కువ భూ సమస్యలు,రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు అందాయని అధికారులు చెబుతున్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గహజ్యోతి, చేయూత పథకాలను అంధించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. కాగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6వరకు దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది .తరువాత డేటా ఎంట్రీ ప్రక్రియ ఈ నెల 7 నుంచి 16 వరకు కొనసాగుతోంది. మండలంలో ప్రయివేటు, ప్రభుత్వ ఆపరేటర్లు 27 మంది పని చేస్తున్నారు. ఇప్పటి వరకు 57 శాతం డేటా ఎంట్రీ పూర్తి అయినట్లు ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి : దుర్గయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

ను పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటయించాలని మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కోరారు. బుధవారం సెక్రటేరియట్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కాగా మంత్రి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్టు తెలిపారు. కాగా దుర్గయ్య మొదటగా అంబేద్కర్ సంఘం నుంచి సర్పంచ్ గా ప్రస్తుతం అన్నారం ఎంపీటీసీగా పని చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికై కాంగ్రెస్ పారీ పిలుపు మేరకు ఆయన బాధ్యతను సక్రమంగా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రచార కమిటీ గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి కృషి చేశారు. కాగా తమలాంటి వారికి పెదపల్లి పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వాలని కోరారు.

12న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 12న మండల సర్వసభ్య సమావేశం ఉన్నట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

బీఆర్ఎస్ అండగా ఉంటుంది

జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. మంథని నియోజకవర్గంలోని మైదుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సడవలయ్య, దేవరాంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రామయ్య,కుసుమ నరేశ్, కాటారం మండల కేంద్రానికి చెందిన దుర్గం సిద్దు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బాధిత కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించి మతుల చిత్రపటాలని ఘనంగా నివాళులర్పించారు. బాధితులకు పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ టి గ్రామానికి చెందిన బొమ్మ ప్రమీల ఇటీవల మృతి చెందడం జరిగింది. బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల రంజిత్, గట్టు తిరుపతి, స్థానిక సర్పంచ్ గునిగంటి మహేందర్, పెసరు రాజేష్, మల్లేష్, వేణు,శివ, తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడా టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ -మహాముత్తారం



క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి అత్యున్నత స్థాయికి చేరాలని డిసిసి కార్యదర్శి తుడి భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామ యువతకు వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్టులు పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నవరాం నాయక్, మాజీ ఎంపిటిసి వావిళ్ళ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల



ఎస్ టి యు నూతన కార్యవర్గ జిల్లా కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర రమేష్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా లావుడ్య రమేష్, ప్రధాన కార్యదర్శిగా రేపాల గణేష్, ఆర్థిక కార్యదర్శిగా గుగ్గిళ్ళ విజేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా మోక్లోత్ పరం సింగ్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పట్క రి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా సీనియర్ నాయకుడు కుర్ర ప్రవీణ్, మండల బాధ్యుడు రేపాల వేణుగోపాల్. తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి కేటీఆర్ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి శ్రీనివాసరావును తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పరామర్శించారు. తెలంగాణ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాసరావు తెలంగాణ భవన్‌కు వెళ్ళగా సమావేశం ముగించుకొని బయటికి వస్తున్న కేటీఆర్ శ్రీనివాసరావును చూసి ఆయన ఆరోగ్య విషయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొట్టెముక్కల కేశవ్ రావు, గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా బడే చొక్కారావు

నవతెలంగాణ -తాడ్వాయి



భారత కమ్యూనిస్టుపార్టీ సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి ప్రాంతానికి చెందిన మిలటరీ చీఫ్ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ మల్లన్నను ఆ పార్టీ నియమించినట్లు తెలిసింది. ఇటీవల ఆయన కేంద్ర కమిటీ సభ్యుల సమక్షంలో పూర్తి బాధ్యతలు స్వీకరించారు. సిపిఐ మావోయిస్టు పార్టీ మళ్లీ తన ఉనికిని చాటు కోవడంతో పాటు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఛత్తీస్ ఘఢ్ దండకారణ్యం కేంద్రంగా సిపిఐ మావోయిస్టులు తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ అప్పుడప్పుడు అలజడులు సృష్టిస్తూ వస్తున్నారు. అయితే సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించిన యాప నారాయణ అలియాస్ హరిభూషణ్ ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రంలో కోవిడ్ బారినపడి 21 జూన్ 2021లో మృతి చెందిన విషయం విదితమే. దీంతో అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి స్థానాన్ని భర్తీ చేసేందుకు ఆ పార్టీ కట్టుదిట్టమైన వ్యూహా లు రచించింది. ఈ స్థానాన్ని దక్కించు కునేందుకు సిపిఐ మావోయిస్టు నేత ఆజాద్ సైతం తన వంతు ప్రయత్నాలు చేయగా చివరికి సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శిగా మిలటరీ చీఫ్ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ మల్లన్నను నియమించింది. ఇటీవల సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఏఓబి రాష్ట్ర జోనల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేశ్, ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సాయన్న కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న పీఎల్జీఏ బెటాలియన్ కమాండర్ మడివి హిడ్మా అలియాస్ హిడ్మాతోపాటు మరికొందరు కీలక నేతలతో జరిగిన సమావేశంలో బడే చొక్కారావుని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు.

ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికైంది. బుధవారం పద్మశాలి గార్డెన్‌లో నిర్వహించారు. అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మేరుగు మోహన్, గౌరవ అధ్యక్షులుగా గోడిశాల సదానందం, ఉపాధ్యక్షులుగా మహాదేవుని జగదీష్, డివిజన్ కార్యదర్శిగా కే.రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శిగా నల్ల వంశీధర్‌రెడ్డి, కోశాధికారిగా పొలసాని రవి, ముఖ్య సలహాదారులుగా బొందలపాటి కిరణ్, ఎర్రబెల్లి విద్యాసాగర్, ఊరటి రాజు, తాళ్లపెల్లి సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సౌడారపు మధు, కార్యవర్గ సభ్యులుగా సోనబోయిన రాజు,సంగినేని ప్రశాంత్, గాండ్ల ప్రదీప్, హింగే రాజు, దొమ్మటి ప్రవీణ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మేరుగు మోహన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రయాణ ప్రాంగణంపై...

15 ఏళ్లుగా నిరుపయోగంగా బస్‌స్టేషన్..?
కబ్జాకు గురయ్యే అవకాశం..?

పాలకులకు పట్టింపు లేదా..?

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రయాణ ప్రాంగణం పశువుల పాక కంటే అధ్వానంగా మారింది. ప్రయాణికుల అవసరాలను తీర్చలేని ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా శిథిలమైపోతుంటే కనీసం పాలకులకు పట్టింపు లేదా..? గత ప్రభుత్వం లోపట్టించుకునే నాథుడే లేడు. మరి ఈ ప్రభుత్వమైనా పట్టించుకుంటుందా..? అనే గుసగుసలు మండల ప్రజల్లోనూ వినిపిస్తున్నాయి. ప్రయాణికుల కష్టాలను తీర్చడానికి ఎందుకింత నిర్లక్ష్యమని మండల ప్రజలు పాలకుల పై అధికారులపై గుస్సవుతున్నారు. తెలంగాణలో రవాణా వ్యవస్థను ప్రతిష్టపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను వెచ్చించి అభివృద్ధికి పాటుపడుతుంటే మండల కేంద్రంలోని బస్ స్టేషన్ శిథిలావస్థకు చేరిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండల కేంద్రంలో బస్‌స్టేషన్ ఉన్న అక్కడి ప్రదేశం అంతా దుర్గంధం, పందులు, దోమలు, స్వైరవిహారంగా నిలవడంతో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూస్తూ ఎక్కవలసిన దుస్థితి నెలకొంది. ఆర్టీసీ నిర్వహణ లోపం వల్ల కాలక్రమంలో సుమారు 15 ఏళ్లుగా బస్ స్టేషన్‌ను నిరుపయోగంగా వదిలేశారు. ఇంతటి పరిస్థితి ఉన్న ఆర్టీసీ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తైనా చూడటం లేదు. మండల కేంద్రానికి వచ్చే బస్సులన్నీ రోడ్డుపై నుంచి నేరుగా వెళ్ళిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు, వికలాంగులు, వివిధ వ్యాపారస్తులు రోడ్డుపైనే ఎండలో బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఎండ, వానలోనూ ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దీనిపై చర్యలు తీసుకోనే పాలకులు, అధికారులు లేరని ప్రయాణికులు మండిపడుతున్నారు. బస్‌స్టేషన్‌ను మరమ్మత్తులు చేయకుండా వదిలేస్తే రానున్న రోజులలో బస్‌స్టేషన్ స్థలమంతా కబ్జాకు గురయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొద్దు నిద్రను వీడి ఇనుగుర్తి బస్‌స్టేషన్‌ను పునరుద్ధరించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇనుగుర్తి మండల ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపడతారా..? తమకేమీ పట్టనట్టు వదిలేస్తారా..? వేచి చూడాల్సిందే..?!






ఐకేపీ వీవోఏలకు సంక్రాంతి కానుకలు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీ సాయి గార్డెన్‌లో వీవోఏల మండలాధ్యక్షురాలు తీగల సునిత అధ్యక్షతన సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ఐకేపీ వివోఏలకు ఏకరూప దుస్తులతో పాటు సంక్రాంతి కానుకగా గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మిగౌడ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఐకెపి వివోఏలుగా 23 సంవత్సరాల నుండి స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తూ సంఘాన్ని గ్రూపుగా చేసి 20 సంవత్సరాలలో 20 లక్షల బ్యాంక్ లింకేజీ రుణము చెల్లించ గల స్థాయికి తీసుకెళ్లామని, కానీ స్వయం సహాయక సంఘాన్ని నడిపించే క్షేత్రస్థాయి వివోఏకి ఏ ప్రభుత్వం కూడా గుర్తించలేదని, గుర్తించినప్పటికీ 3,900 రూపాయల వేతనం అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉమ్మడి మండలంలో పని చేస్తున్నటువంటి 53 మంది వీవోఏలకు డ్రెస్ కోడ్ అందించడం హర్శించదగ్గ విషయం అన్నారు. తెలిపారు. వివోఏ శాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి ఉద్యోగులమై స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ 50,000 నుండి 20 లక్షల వరకు రుణం కట్టించగలిగే స్థాయికి తీసుకువచ్చిన మేము వివోఏలకి ప్రభుత్వం నుండి ఎలాంటి ఉపాధి కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, పద్మశాలి మండలాధ్యక్షులు సామల నరసయ్య , తేరాల భద్రం, వివోఏ మాజీ జిల్లా అధ్యక్షురాలు కొమ్మాల కళావతి, సాధికారిక మండల సమైక్య మండల కోశాధికారి వచ్చాల సాంబయ్య గౌడ్, శాగంటి శ్రీనివాస్, మేడి లక్ష్మి అనసూర్య, నెహ్రూ నాయక్ రామ్మూర్తి, స్వర్ణలత, సులోచన, సుశీల,రాధా రమేష్, వీవోఏలు పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్‌లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సంక్రాంతి అనగా నూతన కాంతి, విద్యార్థులలో నూతనోత్సవాలు నింపడానికి, తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి తెలుగుంటి పండుగ అయిన రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కెయుసి రోడ్, హన్మకొండ ఏకశిల హైస్కూల్‌లో సంక్రాంతి వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి, రేగు పండ్లు, నవదాన్యాలు, బంతిపూలు, చెరకు గడలతో అలంకరించారు. గాలి పటాలు ఎగురవేసి, పలహారాలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీతిరుపతి రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొట్ట మొదట జరుపుకునే పండుగ సంక్రాంతి అని, తర తరాల నుండి వారసత్వంగా వస్తున్న సాంప్రదాయ పర్వదినాలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, వేణుగోపాల్, స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, లిల్లీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

14న ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో ఈ నెల 14 న సంక్రాంతి పర్వదినం సందర్భంగా సహదయ సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు వరంగల్, మహబుబాబాబాద్ జిల్లాలోని కేసముద్రం, నెల్లికుదురు, తొర్రూరు మండలాల్లోని మహిళలు మాత్రమే పాల్గొనాలన్నారు. మొదటి బహుమతిరూ.10,116, రెండవ బహుమతి రూ.5116లు, మూడవ బహుమతి రూ.2516లు, నాలుగవబహుమతి రూ. 1016లు, ఐదవ బహుమతి రూ.516లు నగదు అందించడం జరుగుతందని ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని తెలిపారు. వివరాలకు 949479 1050, 8501951055, 8074956367, 8985787848నెంబర్లలో సంప్రదించాలన్నారు.

13 నుండి గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆ సంఘం 11వ వార్షికోత్సవ వర్ధన్నపేట జోనల్ స్థాయి గ్రామీణ క్రీడ ఉత్సవాలను మండలంలోని వడ్లకొండలో ఈనెల 13, 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వల్లందాస్ చిన్న రంగయ్య, అధ్యక్షుడు నరుకుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వల్లందాస్ రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.300లు చెల్లించాలని పూర్తి వివరాలకు 9398726308, 9908364036, 9505024232 నెంబర్లలో సంప్రదించాన్నారు.

ఇనుగాలకే ఎమ్మెల్సీ ఇవ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఇనుగాల వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గత 15 సంవత్సరాలుగా బలోపేతం చేస్తూ కార్యకర్తలను కాపాడుకున్న ఇనుగాలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

మత్తు పదార్థాల నివారణకు చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



మత్తుపదార్ధ నివారణకు చర్యలు చేపట్టాలని అందుకు అధికారుల సమన్వయంతోనే సాధ్య మౌతుందని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నా రు. బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ జిల్లా ల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, డ్రగ్స్ ముప్పును రూపుమాపడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటుపడి యువతవారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.నార్కోటిక్స్ ఆధ్వర్యంలో బృందాలను నియమించడం, మేజర్ కాలనీలో గస్తీ ముమ్మరం చేయాలని, గత సమావేశంలో జరిగిన అంశాలపై తీసుకొన్న చర్యలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లాలో 30 కేసులు నమోదు చేశా మని, పోలీస్ శాఖ ద్వారా కొన్ని గుర్తించిన ప్రత్యేక ఏరియాలలో మిల్స్ కాలనీ, శివనగర్, మట్వాడ ప్రాంతాలపై ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మత్తు పదార్థాలకు బానిసై ఆసుపత్రికి వచ్చి వారి చికిత్సలు, రోగి అభిప్రాయాన్ని సేకరించాలని మత్తు పదార్థాలు తీసుకోవడం జరిగే వల్ల అనారోగ్య సమస్యల గురించి అవగా హనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, డీసీపీ రవీందర్, జిల్లా వ్యవసా య అధికారి ఉషా దయాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ,ఏసీపీ వరంగల్ కిషన్, జిల్లా ఇంట ర్మీడియట్ అధికారి ఆర్ లక్ష్మనాయక్ , నార్కోటిక్స్ సీ.ఐ సురేష్ , నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నెక్కొండ

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపుతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలనే మొక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ బుధవారం చెల్లించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు అశోక్‌తోపాటు కాడబోయిన రమేష్, మాదారపు మహేందర్, బుద్దే సంపత్, బిర్రు ప్రభాకర్, ముసు రేవంత్‌రెడ్డిలు మొక్కులు చెల్లించుకున్నారు.

కేటీఆర్ సన్నాహక సమావేశంలో ఆరూరి

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్‌తో పాటు పర్వతగిరి మండలాధ్యక్షుడు రంగు కుమార్, కల్లెడ సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, నాయకులు పట్టాపురం ఏకాంతం, చిన్నపాక శ్రీనివాస్, గూడ నరేందర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు గురుకులంలో కైట్ ఫెస్టివల్

నవతెలంగాణ-వేలేరు

సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని వేలేరు గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం కైట్ ఫెస్టివల్ కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా రంగు రంగుల పతంగులతో విద్యార్థులు సందడి చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు. ఇవి మానసిక ఉత్సాహం ఉల్లాసాన్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఆర్ భానుప్రకాశ్, సీనియర్ ఉపాధ్యాయులు కేఎన్‌వీ రాజ్ గోపాల్ సంబందిత హౌస్ మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.